# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09  సంచిక : 22  పేజీలు : 08,  వెల రూ. 5రూ/  మంగళవారం- 15 - జూలై- 2025


## బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం



## తిరుపతి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం..

తిరుపతి రైల్వేస్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.

స్టేషన్ లూప్ లైన్‌లో ఆగి ఉన్న రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

రాయలసీమ, షిర్డీ ఎక్స్‌ప్రెస్‌లలో ఈ ప్రమాదం సంభవించింది.



తిరుపతి, జులై 14: తిరుపతి రైల్వేస్టేషన్‌లోని యార్డ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డ్‌లో ఆగి ఉన్న రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు.. హిసార్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ల బోగీలు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో రైల్వేస్టేషన్ అధికారులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక శకటాలతో వారు అక్కడికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి హిసార్ ఎక్స్‌ప్రెస్ మిగతా..2లో

## శ్రీశైలం జలాశయానికి ఒక్కసారిగా తగ్గిన వరద - నీటిమట్టం 883 అడుగులు


జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి

శ్రీశైలానికి 1,21,873 క్యూసెక్కులు

శ్రీశైలం ప్రాజెక్టు ఔట్‌ఫ్లో 1,15,611 క్యూసెక్కులు

ఒక స్పిల్‌వే గేటు ఎత్తి 27,249 క్యూసెక్కులు

నాగార్జునసాగర్‌కు విడుదల



అమరావతి: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం ఒక్కసారిగా తగ్గిపోయింది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గుముఖం పట్టటంతో శ్రీశైలంకు ఇన్‌ఫ్లో తగ్గుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి మిగతా..2లో

## నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

### గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని

- మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు.
- పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు.
- తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా 'సీఎం చురకలంటించారు.
- తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం




మిగతాది 2లో

నల్గొండ, జులై 14: బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.


## కేసీఆర్ చేసిన తప్పులను మాపై రుద్దుతున్నారు..

- గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.
- కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు.
- గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు.



ఖమ్మం జిల్లా: తమ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని నొక్కిచెప్పారు. ఇవాళ(సోమవారం,జులై14)న కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. మిగతా..2లో

## గంజాయ్ కేసులో పట్టుబడితే సంక్షేమ పథకాలు కట్?




- సీజ్ చేసిన ఆస్తులతో డీఅడిక్షన్ కేంద్రాలు - కాఫీ బ్రాండ్‌గా అరకు
- గంజాయి వ్యాపారస్తుల ఆర్థిక మూలాలు దెబ్బతీస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి
- గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకునేవారి పట్ల కఠినంగా ఉన్నామని స్పష్టం

అమరావతి : గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని ప్రస్తుతం అరకు అంటే మిగతా..2లో

## రాజకీయ అవసరాల కోసం ఫైబర్‌నెట్‌ను వైఎస్సార్సీపీ నాశనం చేసింది

- ఏపీ ఫైబర్?నెట్? ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఫైబర్‌నెట్ కనెక్షన్లు సగానికి తగ్గాయని ఆగ్రహం
- రాజకీయ అవసరాల కోసం ప్రతిష్టాత్మక సంస్థను గత ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు.
- వైఎస్సార్సీపీ రాజకీయ అవసరాల కోసం వాడుకుని, లక్ష్యం దెబ్బతీసిందని ఆగ్రహం వ్యక్తం




మిగతాది 2లో

అమరావతి : ఏపీ ఫైబర్?నెట్?ను మళ్లీ గాడిన పెట్టేందుకు అవసరమైన తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సంస్థ కోసం ఏడాదిలో 200 కోట్లు ఇచ్చి నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నందున కనెక్షన్లు పెంచుకునేందుకు కొత్త విధానాలు అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాజకీయ అవసరాల కోసం ప్రతిష్టాత్మక సంస్థను గత ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు.ఏపీ ఫైబర్?నెట్? ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి సచివాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం వేల మంది పార్టీ కార్యకర్తల్ని సంస్థలో నియమించి నిధుల

## అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్



- గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నియామకం
- రాష్ట్రపతి ఆమోదముద్ర
- గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం

## నేటి నుంచి భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు..




- భారత్-అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం
- భారత్ ఈ చర్చల్లో పూర్తిస్థాయి ద్వైపాకిక్ష వాణిజ్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది.

ఢిల్లి : భారత్-అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య

## ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ!

### జల వివాదాలపై చర్చ

- ఈనెల 16న రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో భేటీకానున్న కేంద్రజలశక్తి శాఖ మంత్రి
- జల అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆహ్వానం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 16, 17 తేదీల్లో ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం.



ఢిల్లి: తెలుగు రాష్ట్రాల్లోని జల అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆహ్వానం పంపించింది. ఎల్లుండి మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఢిల్లీలోని శ్రాంశక్తిభవన్ వేదికగా నిర్వహించనున్న సమావేశానికి వచ్చేందుకు వీలవుతుందా? లేదా? అనేది తెలియజేయాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఇద్దరు ముఖ్యమంత్రులను కోరింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు మంగళవారం, బుధవారం ఢిల్లీలో పర్యటించనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 16, 17 తేదీల్లో ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. మిగతా..2లో

## యాక్సియమ్-4 స్పేసెక్స్ డ్రాగన్ అన్‌డాకింగ్ కంప్లీట్

### భూమికి తిరుగుపయనమైన శుక్లా బృందం

- భూమికి తీరుగుపయనమైన యాక్సియం
- 4 వ్యోమగాములు- రేపు మధ్యాహ్నం కాలిఫోర్నియా తీరంలో ల్యాడింగ్!
- అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి



ఢిల్లి: యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు భూమికి తిరుగు పయనమయ్యారు. ఇందుకోసం భారత కాలమానం ప్రకారం ఇవాళ అంటే జులై 14న సాయంత్రం 4:35 గంటలకు తో క్రూ డ్రాగన్ 213 'గ్రేస్' క్యాప్సూల్? అన్?డాకింగ్ ప్రక్రియ నిర్వహించారు.పలు ఆర్బిటల్ ప్రక్రియల అనంతరం రేపు అంటే మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కాలిఫోర్నియా తీరంలో క్రూ డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ ల్యాండ్ కానుంది. వెంటనే శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియొస్కీ, టిబోర్ కాపు వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించను న్నారు. అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు ఈ చర్యలు తీసుకోనున్నట్లు ఇస్రో పేర్కొంది. అందుకోసం వారం రోజుల పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచనున్నట్లు తెలిపింది. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను

## తిరుపతి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం..

సోమవారం ఉదయం 11.50కి తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకుంది.ప్రయాణికులను రైల్వేస్టేషన్‌లో దింపిన తర్వాత యార్డ్‌లోకి వెళ్తున్న క్రమంలో ఇంజిన్ వెనుక భాగంలో ఉన్న రైల్వే బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అదే సమయంలో పక్క ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ జనరేటర్ బోగీలోకి మంటలు వ్యాపించాయి. ఫైర్ ఇంజన్ వచ్చి.. మంటలు ఆర్పేలోగా హిసార్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీ పూర్తిగా కాలిపోయింది. ఇక రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగీ పాక్షికంగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. రైల్వేస్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. మరోవైపు ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదం సంభవించగానే.. ఇంజిన్ నుంచి బోగీలను వేరు చేశారు. దీంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయ్యింది.

## అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

అమరావతి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు, గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "టీడీపీ సీనియర్ నాయకుడు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు గోవా గవర్నర్‌గా ఎంపిక కావడం సంతోషకరం. ఆయన తమ అనుభవంతో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించి, పదవికి కీర్తి తెస్తారని ఆశిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజు రాజకీయ జీవితంలో విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన గవర్నర్‌గా నియామకం కూటమి ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

## కేసీఆర్ చేసిన తప్పులను మాపై రుద్దుతున్నారు..

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. రైతులు పండించిన పంటకు పెట్టుబడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం: మంత్రి పొంగులేటి

రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టుకుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు.

## నేటి నుంచి భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు..

మరో విడత చర్చలు జరుగనున్నాయి. అమెరికా లోని వాషింగ్టన్ నగరంలో ఇవాళ చర్చలు మొదలు కానున్నాయి. ఇప్పటికే భారత వాణిజ్య శాఖ అధికారులతో కూడిన ఓ బృందం వాషింగ్టన్‌కు చేరుకుంది. ఈ టీమ్‌లో చీఫ్ నెగోషియేటర్‌గా వ్యవహరించే వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ మాత్రం బుధవారం తన బృందంతో కలువనున్నారు. సోమవారం నుంచి నాలుగు రోజులపాటు ఈ వాణిజ్య చర్చలు జరగనున్నాయి. గురువారం ముగియనున్నాయి. వ్యవసాయం, ఆటోమొబైల్ లాంటి రంగాల్లో నెలకొన్న చిక్కు ముడులను తొలగించుకోవడానికి ఇరు దేశాలకు చెందిన బృందాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కూడా అదనపు టారిఫ్‌ల అమలును వాయిదా వేసింది. ఆగస్టు 1 వరకు పలు దేశాలకు గడువు పొడిగించింది. భారత్ ఈ చర్చల్లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. ఆగస్టు 1 నాటికి తొలి విడత డీల్‌ను కుదుర్చుకోవాలని, ఆ తర్వాత కూడా చర్చలను కొనసాగించి పూర్తిస్థాయి ఒప్పందానికి రావాలని ప్రయత్నిస్తోంది. భారత్ వ్యవసాయం, పాల ఉత్పత్తుల విషయంలో అమెరికాకు టారిఫ్‌లలో రాయితీలు ఇచ్చేందుకు సుముఖంగా లేదు. మరోవైపు 26 శాతం టారిఫ్‌లను అమెరికా తొలగించాలని బలంగా కోరుతోంది. అలాగే స్టీల్‌పై 50 శాతం, ఆటో సెక్టార్‌పై 25 శాతం పన్ను తొలగించాలని కోరుతోంది.

## ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ!
## - జల వివాదాలపై చర్చ

ఇద్దరు సీఎంలు 16వ తేదీ దిల్లీలోనే ఉంటారు. ఈ తరుణంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సమావేశానికి ఇద్దరూ వచ్చేందుకు వీలవుతుందీ, లేనిదీ తెలియజేయాలని సమాచారం పంపించింది. అలాగే చర్చించాల్సిన జల అంశాలకు చెందిన అజెండా వివరాలను కూడా ముందుగానే తమ మంత్రిత్వశాఖకు పంపాలని కూడా సూచించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో భేటీ అయ్యారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. పోలవరం ఎడమ, కుడి కాలువల నిర్మాణానికి చేసిన ఖర్చును రీయింబర్స్ చేయాలని, పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతూనే పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల వరద నీరు గోదావరిలోని పోలవరం నుంచి బనకచర్లకు పంపేందుకు లింక్ కెనాల్ ఏర్పాటుపై చర్చించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఏపీ కరువు రహితంగా మారడంతో పాటు 80 లక్షల మందికి తాగునీరు అందిస్తుందని వివరించారు. 3 లక్షల హెక్టార్ల నూతన ఆయకట్టు ఏర్పడుతుందని అన్నారు. 9.14 లక్షల హెక్టార్లకు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 20 టీఎంసీలు నీరు పరిశ్రమలకు అందించగలుగుతామని సీఎం చంద్రబాబు అప్పుడు పేర్కొన్నారు. ఆ తర్వాత పోలవరం- బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రులు, నేతలకు సూచించారు. పోలవరం-బనచకర్ల ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదన్నారు. తెలంగాణాలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదని, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారని, ప్రజలకు వాస్తవాలు వివరిద్దామని చంద్రబాబు అన్నారు. తెలంగాణ సీఎం కూడా బనచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఏపీతో చర్చలు జరుపుతామని పేర్కొన్న తరుణంలో కేంద్ర జలశక్తిమంత్రి వద్ద జరగనున్న సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది. ఇరు రాష్ట్రాల నీటి వాటాల అంశాలపైనా చర్చ జరిగే వీలుంది. పోలవరం-బనచర్ల అంశాలతోపాటు కృష్ణ, గోదావరి బోర్డు గురించి కూడా చర్చకు వచ్చే వీలుంది. ఇవే కాకుండా ఇరు రాష్ట్రాలు ఏయే విషయాలను అజెండాలో పొందుపరిస్తే వాటిని ప్రాధాన్య ప్రకారం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ చర్చకు తీసుకునే అవకాశం ఉంది.


### 2027లో గోదావరి పుష్కరాలు - రూ.904 కోట్లతో ఘాట్‌ల విస్తరణ

గోదావరి పుష్కర పనులకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్న అధికారులు - త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం

2027 : ఏపీలో 2027లో గోదావరికి పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కార్యాచరణ అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు నాయకులు, యంత్రాంగం కలిసి తొలి దశ సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రతిపాదించిన అంశాలకు ప్రాధాన్యం కల్పిస్తూ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మొత్తం పనులను మూడు విధాలుగా విభజించారు. లాంగ్ టర్మ్, మిడ్ టర్మ్, షార్ట్ టర్మ్‌గా విడదీశారు. పుష్కరాల పేరుతో శాశ్వత ప్రాతిపదికన చేపట్టే పనులు ముందుగా ప్రారంభించి, పుష్కర ఏర్పాట్లు వరకూ పనులను విభజించారు. మొత్తం 2121 పనులు చేపట్టాలని ప్రతిపాదించారు. టెండర్ల దశలో చేట్టాల్సినవి 1596 ఉండగా, నామినేషన్ విధానంలో 242 ఉన్నాయి. మిగిలినవి ఆయా శాఖల పరిధిలోని నిధులతో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. రూ.904 కోట్లతో ఘాట్‌ల విస్తరణ : ఘాట్‌ల విస్తరణ కోసం రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఏ, బీ, సీ, డీ, ఈ కేటగిరిల్లో ప్రాధాన్యం గుర్తించి, విస్తరిస్తారు. కొన్ని ఘాట్‌ల వద్ద ఆధ్మాత్మిక అలంకరణతో పాటు సుందరీకరణకు అదనంగా మరో రూ.200 కోట్లు ఖర్చు చేయనున్నారు. పుష్కర, సరస్వతి, కోటిలింగాల ఘాట్‌లలో ఆర్చిలు ఏర్పాటు చేస్తారు. రోడ్డు విస్తరణ, అనుసంధాన రహదారుల నిర్మాణానికి నగరపాలక సంస్థ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ పనులను రూ.456 కోట్లతో చేపట్టనున్నారు. గత పుష్కరాల్లో 3 కోట్ల నుంచి 4 కోట్ల మంది పాల్గొన్నారు. ఈసారి 8 కోట్ల మంది వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు నగరాన్ని అనుసంధానం చేస్తూ 29.21 కిలోమీటర్ల మేర రోడ్లను విస్తరించనున్నారు. 60 నుంచి 80 అడుగుల వరకూ వెడల్పు చేసి ట్రాఫిక్ రద్దీని నియంత్రిస్తారు. ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరచడంపై అధికారులు ఫోకస్ పెట్టారు. అంతర్గత రహదారులపై 151 బస్సుల ద్వారా ఘాట్‌ల వరకూ భక్తులను తీసుకెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. గంటకు పది వేల మంది భక్తులు నగరానికి వివిధ మార్గాల్లో పుష్కర స్నానాల కోసం వస్తారని అంచనా వేస్తున్నారు. వివిధ మార్గాల్లో వారందరినీ ఘాట్‌ల వరకూ చేర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగే సమావేశంలో కీలక అంశాలపై కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

## శ్రీశైలం జలాశయానికి ఒక్కసారిగా తగ్గిన వరద - నీటిమట్టం 883 అడుగులు

మొదటి పేజి తరువాయి



68,856 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. శ్రీశైలం ఔట్‌ఫ్లో లక్షా15వేల662 క్యూసెక్కులుగా అధికారులు వెల్లడించారు. పోతిరెడ్డిపాడు నుంచి 20వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 33,144 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఒక స్పిల్ వే గేటు ఎత్తి 27,203 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205 టీఎంసీలుగా నమోదైంది.

### శ్రీశైలం జలాశయానికి ఒక్కసారిగా తగ్గిన వరద - 883 అడుగులకు చేరిన నీటిమట్టం

సాగునీటి కాలువకు గండి : మరోవైపు శ్రీకాకుళం జిల్లా వంశధార గొట్టా బ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా విడుదలయ్యే సాగునీటి కాలువకు గండి పడింది. దీంతో నీరు సమీపంలోని పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. సాగు నీరు వృథా అవుతుండటంతో అధికారులు ఎడమ కాలువ గేట్లు మూసివేశారు. కాలువ గండిని పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. ఎప్పుడూలేని విధంగా : అయితే సాధారణంగా ఆగస్టు ఆఖరు నాటికి లేదంటే సెప్టెంబరులో గానీ శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తుతుంటారు. ఈ ఏడాది ఎగువన జూన్ నుంచి వర్షాలు సమృద్ధిగా కురవడంతో వరద ప్రవాహం భారీగా ఉంది. జూన్ 1 నుంచి ప్రారంభమైన నీటి సంవత్సరంలో జులై 5 వరకు శ్రీశైలం జలాశయంలోకి 125 టీఎంసీల ప్రవాహం వచ్చింది. గత 15 ఏళ్ల సగటు ఈ కాలవ్యవధికి 12.26 టీఎంసీలే. దాంతో ఎప్పుడూ లేనట్లు జులై తొలి వారంలోనే శ్రీశైలం నీటిని విడుదల చేశారు. గతేదాది జులై 30న గేట్లు ఎత్తగా, ప్రస్తుతం దానికి మూడు వారాల ముందే జులై 8న గేట్లు ఎత్తటం విశేషం. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహించే అద్భుతమైన దృశ్యాలను చూసేందుకు ఏటా వేల మంది వస్తుంటారు. కానీ ఈసారి జులై మొదట్లోనే గేట్లు ఎత్తడంతో పర్యాటకులు పెద్దసంఖ్యలో వచ్చారు. రాయలసీమ రతనాల సీమ : జులై 8న శ్రీశైలంలో పర్యటించిన సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతిఇచ్చి జలాశయం గేట్లను ఎత్తి సాగర్?కు నీటిని విడుదల చేశారు. తన జీవితంలో ఆరోజు చాలా సంతోషకరమైన రోజు అని చంద్రబాబు పేర్కొన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం నిండటం శుభపరిణామమని తెలిపారు. పైనుంచి వచ్చిన జలాలతో ప్రాజెక్టు నిండుగా ఉందన్నారు. శ్రీశైలం మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించానని రాయలసీమ రతనాల సీమ కావాలని ఆయణ్ని ప్రార్థించినట్లు చెప్పారు. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుందని వెల్లడించారు. జలాలే మన సంపద వాటితోనే రైతుల కష్టాలు తీరతాయని సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

## నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

మొదటి పేజి తరువాయి




అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

### మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ పంపిణి చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు.

## రాజకీయ అవసరాల కోసం ఫైబర్‌నెట్‌ను వైఎస్సార్సీపీ నాశనం చేసింది

మొదటి పేజి తరువాయి




దుర్వినియోగానికి పాల్పడిందని సీఎం ఆరోపించారు. నాటి నిర్లక్ష్యం కారణంగా కనెక్షన్లు సగానికి తగ్గాయని మండిపడ్డారు. సంస్థను తిరిగి నిలబెట్టేందుకు ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను వైఎస్సార్సీపీ రాజకీయ అవసరాల కోసం వాడుకుని, లక్ష్యం దెబ్బతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 నాటికి 8.70 లక్షల కనెక్షన్‌లు, 4.50 లక్షలకు పడిపోవడానికి గత ప్రభుత్వ విధానాలే కారణమని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపి, 8.70 లక్షల కనెక్షన్లకు పైగా ఇచ్చామని గుర్తు చేశారు. వైఎస్సార్సీ కార్యకర్తల కోసం అనవసరం లేని పోస్టులు సృష్టించిన గత ప్రభుత్వం 130 మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుందని ధ్వజమెత్తారు. ఏపీ ఫైబర్?నెట్?ను తీర్చిదిద్దాలి: ప్రభుత్వ వ్యవస్థల్లో వందల, వేల మందిని నియమించి పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. నాటి నియామకాలపై విచారణ జరిపి, అక్రమార్కులను గుర్తించి సమస్త వివరాలు వెలుగులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాటి తప్పులను సరిదిద్దుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏపీ ఫైబర్?నెట్?ను తీర్చిదిద్దాలని సూచించారు. నూతన సెట్‌టాప్ బాక్సులు అందుబాటులోకి తెచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సీఎం వెల్లడించారు. సర్వైలెన్స్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 14,770 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ 2024 నుంచి జూన్ 2025 వరకు కింద 192.5 కోట్లు, కింద 66.76 కోట్ల చెల్లింపులకు నిధులు విడుదల చేయగా, భారత్ నెట్ ఫేజ్ 2లో భాగంగా 67.14 కోట్ల కేంద్ర నిధులు అందాల్సి ఉందన్నారు. జీపీయూ సర్వర్లు, 38 ఏఐ-ఎంఎల్ ఆధారిత స్మార్ట్ అనలిటిక్స్, అదనంగా 300 కెమెరాలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. డిజిటల్ ఏపీలో ఫైబర్?నెట్? కీలక పాత్ర: రాష్ట్రవ్యాప్తంగా ఫైబర్ ఆధారిత డిజిటల్ కనెక్టివిటీ పెంచేందుకు, సేవలు మెరుగు పరిచేందుకు, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్వహణ చేపట్టాలనే అంశంపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్‌తో ఏపీ ఫైబర్?నెట్?ను అనుసంధానించే ప్రణాళికలను సీఎం పరిశీలించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడంలో ఏపీ ఫైబర్?నెట్? కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ సేవలను అందించాలన్న లక్ష్యంతో పని చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్?నెట్? సౌకర్యం కల్పించి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని సీఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్, టెలికాం టవర్స్, గృహాలకు అందించే ఫైబర్?నెట్? ప్యాకేజీలను మరింత అభివృద్ధి చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2 లక్షల కిలోమీటర్ల మేర ఫైబర్?నెట్? లైన్ వేయాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఇప్పటివరకు 78,355 కిలోమీటర్ల మేర ఫైబర్?నెట్? విస్తరించారు. ఫైబర్?నెట్? విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కిలోమీటర్ల, తమిళనాడు 49,616 కిలోమీటర్ల, గుజరాత్ 35,246 కిలోమీటర్ల, తెలంగాణ 29,143 కిలోమీటర్లు ఉన్నాయి.

## గంజాయ్ కేసులో పట్టుబడితే
## సంక్షేమ పథకాలు కట్?




కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు ఏపీ హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు. సీజ్ చేసిన ఆస్తులతో డీఅడిక్షన్ కేంద్రాలు: గంజాయి వ్యాపారస్తుల ఆర్థిక మూలాలు దెబ్బతీస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇప్పటివరకు 7 కోట్ల ఆస్తులు సీజ్ చేశామన్నారు. కింగ్ పిన్స్ మూలాల్లోకి వెళ్లి వారితో సంబంధం ఉన్నవారందరినీ బాధ్యుల్ని చేస్తున్నామని వెల్లడించారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకునేవారి పట్ల కఠినంగా ఉన్నామని స్పష్టం చేశారు. సీజ్ చేసిన ఆస్తులతో డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గంజాయ్ కేసులో ఎవరైనా పట్టుబడితే సంక్షేమ పథకాలు నిలుపుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్సీపీ నేతలకు ఆర్థిక వనరుగా మారిన గంజాయి సాగుని సున్నా చేశామని తెలిపారు.

### గంజాయ్ కేసులో పట్టుబడితే సంక్షేమ పథకాలు కట్?

### 'గంజాయి' అంతు చూశారు - మన్యంపై మచ్చ తొలగుతోంది

'అరకు, పాడేరు అంటే గంజా పండిస్తారనే స్థాయి నుంచి అరకు అంటే కాఫీకి ప్రపంచస్థాయి బ్రాండ్ అనే విధంగా చేశాం. గంజాయిపై యుద్దంలో భాగంగా ఏడాదిలో చేపట్టిన చర్యల వల్ల ఎన్నో మార్పులు తీసుకొచ్చాం.' -అనిత, హోంమంత్రి గంజాయిపై ఉక్కుపాదం: గంజాయ్ కేంద్రంగా పేరొందిన ఏజెన్సీ ప్రాంతంపై అపవాదు పోగొట్టి అరకు బ్రా%శీ%డ్ ఇమేజ్ తిరిగి తీసుకొచ్చామని వ్యాఖ్యానించారు. గంజాయిపై డేగ కన్ను ఉండాలనే లక్ష్యంతోనే ఈగల్ పేరు గంజాయ్ నిర్మూలన బృందానికి సీఎం చంద్రబాబు సూచించారని వివరించారు. ఈగల్ టీమ్ సభ్యులు సమర్థంగా పని చేస్తున్నారన్నారు. ప్రత్యేకంగా టీమ్‌లు ఏర్పాటు చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయాంలో గంజాయి సాగు ఓ కుటీర పరిశ్రమ ద్వారా ప్రోత్సహించారని ఆరోపించారు. స్కూల్ పిల్లల బ్యాగుల్లోకి కూడా గంజాయ్ వెళ్లిన సంఘటనలు గత ప్రభుత్వంలో చూశామన్నారు. గంజాయికి సంబంధించి ఏడాది కాలంలో 800కుపైగా కేసులు నమోదు చేసి వేల మందిని అరెస్టు చేశామని తెలిపారు. గంజాయ్ సాగుకు ప్రత్యామ్నాయ పంటలని ప్రోత్సహిస్తూ 40 లక్షలకు పైగా వివిధ రకాల మొక్కలు పంపిణీ చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకూ 68 వేల ఎకరాలకు పైగా గంజాయిని నాశనం చేశామన్నారు. గంజాయ్ నిర్మూలనకు చేసే యజ్ఞంలో ప్రజలందరి సహకారం కావాలని కోరారు.

# సంపాదకీయం

## శిల్పం ఎలా ఉన్నా, చదివించే లక్షణం ముఖ్యం

వేమూరి సత్యనారాయణ (వేమూరి సత్యం) కథారచయితగా, సినీ రచయితగా ఎన్నదగిన కథలు రాశారు. 'జ్యోతి' మాసపత్రికకు ఎడిటర్‌గా పని చేస్తూ కొన్ని వందల కథలను ఎంపిక చేసి ప్రచురించారు. ఒకప్పుడు ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించిన 'మీరా' నవలా రచయిత్రి సత్యంగారి డిస్కవరీనే! అలాంటి సత్యంగారు ఇటీవల ఒక అరుదైన ఫీట్ చేశారు. తన ఎనభయ్ ఏళ్ళ వయసులో 'ఎనభయ్‌లో ఇరవై' అంటూ మొదటి కథాసంపుటిని ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయనతో చిన్న సంభాషణ! ఎనభయ్ ఏళ్ళ వయసులో మొదటి కథా సంపుటి! ఎలా ఉంది మీ అనుభూతి? అనుభూతి ఆశించి పుస్తకం తీసుకురాలేదు. ఒక స్నేహితుడి ఆలోచన, నా శ్రీమతి ప్రోత్సాహంతో యాంత్రికంగానే మొదలుపెట్టి పుస్తకం తెచ్చాను. పుస్తకం వచ్చి మంచి అనుభూతిని మిగిల్చింది. చివరలో నా ఎనబై ఏళ్ళ ప్రయాణం పేరుతో రాసిన ఒక చిన్న వ్యాసం నా జీవితాన్ని క్లుప్తంగా రికార్డ్ చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. పుస్తకం మొదటి పరిచయ కార్యక్రమం కూడా నా 80వ పుట్టినరోజు వేడుకతో కలిపి కుటుంబ సభ్యుల మధ్య సాహితీ మిత్రుల మధ్య జరగడం దాదాపు ఆనందాశ్రువులు తెచ్చేంత అనుభూతినే మిగిల్చింది. ఐ యామ్ హాపీ! ఈ పుస్తకంలో మొదటి కథను డెబ్బయ్యవ దశకంలో రాశారు. దాన్ని మళ్ళీ యాభయ్ ఏళ్ళ తరువాత 2024లో తిరగ రాశారు? ఈ కాలంలో రచయితగా మీలోను, మీ దృక్పథంలోను వచ్చిన మార్పును కథ తిరగ రాసినప్పుడు కథలో చోటు చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు. దీని వలన మీరు సాధించిన అదనపు ప్రయోజనం ఏదయినా ఉన్నదా? ఈ సంపుటి ప్రచురించే క్రమంలో నా మొదటి కథ గురించి ఆలోచించినప్పుడు నేను గ్రహించినది ఏమిటంటే, ఒక అనూహ్య సంఘటన నన్ను స్పందింప చేసి ఆ కథగా ఎవాల్వ్ అయింది అని. ఆ కథను రాసినప్పటి ప్రతి ఇప్పుడు లేకపోయినా నాకు స్పష్టంగా గుర్తుండటం వలన తిరగ రాయగలిగాను. ఆ కథ ఎలా వుండి ఉంటుందో జ్ఞాపకం చేసుకుని రాసాను. ఇలా ఎందుకు రాసాను అంటే అప్పటి నా స్పందనను, సంఘర్షణను శాశ్వతం చేసుకోవడానికే. బహుశా మొదటగా రాసి జాగ్రత్త పరచని ఆ కథ ఇప్పటి కథకి దగ్గర గానే ఉంటుంది అనుకుంటున్నాను. ఎందుకంటే నా స్వభావంలో ఎలాంటి మార్పు లేదు గనుక. మీ కథలు కొన్ని ఓపెన్ ఎండెడ్‌గా ఉంటాయి. అలా ఉంచడం వలన పాఠకుడు తనకు కావలసిన ముగింపు ఏదో తాను వెతుక్కునే సౌలభ్యం ఉంటుంది. కానీ అలా ఓపెన్ ఎండెడ్‌గా వదిలేయడం రచయిత బలహీనత కాదా? తానేం చెప్పదలచుకున్నాడో అది స్పష్టంగా కథలో చెప్పాలి కదా? ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం ఉంచకపోవడం అనేది ఒక కథ ముగింపుకి రచయిత ఎన్నుకునే వ్యూహం మీద ఆధారపడి ఉంటుంది. ఓపెన్ ఎండెడ్‌గా ఉంచకుండా రచయిత ముగింపు చెప్పినా ఆ ముగింపు నచ్చకపోతే పాఠకుడు తనకు నచ్చిన ముగింపు తాను రాసుకుంటాడు. మరెందుకు అలా ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం అంటే అది రచయిత నిర్ణయం. మీరు కథ రాసే పద్ధతి? కథకి సంబంధించిన ఆలోచన అనే మొలక మనసులో పడ్డాక నెమ్మది నెమ్మదిగా ఆకులు తొడుగుతూ, రెమ్మలుగా పెరుగుతూ వస్తుంది వస్తువు. అయితే నాకున్న ఒక ప్రత్యేకమైన అలవాటు వలన, అనుకున్న కథని రాయడానికి ముందే స్నేహితులకి, ఇంట్లో సభ్యులకి కథగా చెప్తాను. ఇలా ఒక నేరేషన్ నుంచి మరొక నేరేషన్ లోకి ప్రయాణించడంలో వాక్యాలు అలవోకగా వచ్చి చేరతాయి, పాత్రలు పుడతాయి, వస్తువు చివరకు ఒక కథగా ఎవాల్వ్ అవుతుంది. అలా ఎవాల్వ్ అయిన కథని రాసి పక్కన పడేసి మరో వారం తరువాత తీరికగా చదువుకుంటాను. లోపాలు సరి చేసుకుంటాను. ఆ తరువాత ఒకరికో ఇద్దరికో చూపించి అభిప్రాయం తీసుకుని మళ్ళీ తిరగ రాస్తాను. మూడోసారి రాసే వెర్షన్ ఫైనల్ కథగా పాఠకుడి ముందుకు వస్తుంది. కథలు సరే, నవల రాసే ఉద్దేశం ఉందా? అంతకుముందు లేదు. ఇప్పుడు వుంది. యెస్! నా జీవితం, నా అనుభవాలు, నా పోరాటాలు, నా ఆనందాలు, దుఃఖాలు, వీటితో పాటుగా నా జీవితం లోని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులు, అందరినీ తలచుకుని, ఆ బంధాల మధ్య ఉన్న ఆరోహణా అవరోహణలు అన్నీ గుదిగుచ్చి ఒక నవలగా తేవచ్చేమో! కొంత వాస్తవమూ, కొంత కల్పనా కలిపి నవల రాయగలనేమో! చూడాలి. ఈ తరానికి మీరిచ్చే సలహా? ప్రత్యేకంగా ఏమీ లేదు. రాయాలనుకున్నపుడు రాయండి. రాసిన వాటి గురించి మిత్రులతోనూ, మీ ముందుతరం రచయితలతోనూ చర్చించండి. శిల్పం ఎలా ఉన్నా కథకి చదివించే లక్షణం ముఖ్యం అని నేను నమ్మి చెపుతున్నాను. అలా కాకుండా మరోలా రాసి మెప్పించగల ప్రతిభ మీలో ఉంటే రాయండి. అంతా మీ ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. ఎంత రాసినా, ఎలా రాసినా చదవడం మాత్రం ఆపొద్దు. నిరంతర పఠనం మిమ్మల్ని పుటం పెడుతుంది.

# భాషా ఘోష

ప్రపంచంలో ఇప్పుడు ఏడు వేలకు పైగా భాషలు మనుగడలో ఉన్నాయి. గడచిన శతాబ్ద కాలంలో దాదాపు రెండు వేల భాషలు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇప్పటికి మనుగడలో ఉన్న ఏడు వేలకు పైగా భాషల్లోనూ సుమారు మూడు వేల భాషలు ప్రమాదం అంచుల్లో ఉన్నాయి. అంటే,ఆయా భాషల కోసం పరిరక్షణ చర్యలు చేపట్టకుంటే, కొన ఊపిరితో ఉన్న ఆ భాషలు కూడా కనుమరుగైపోవడానికి ఎంతోకాలం పట్టదు. భాషలు కనుమరుగైపోవడానికి సవాలక్ష కారణాలు. ఆ కారణాలలో ముఖ్యమైనది ప్రభుత్వాల అణచివేత ధోరణి. అల్పసంఖ్యాకులు మాట్లాడుకునే భాషలలో బోధనావకాశాలు కల్పించకుండా చేయడం వంటి బుద్ధితక్కువ చర్యలు భాషల ఉసురు తీస్తున్నాయి. ఒక భాష అంతరించిపోతే వాటిల్లే నష్టం ఏమిటో రాజకీయాల్లో మునిగితేలే పాలకులకు తెలియదు. ఒక భాష అంతరించిపోతే, కేవలం ఒక సమాచార మార్పిడి సాధనం మాత్రమే అంతరించిపోయినట్లు కాదు. ఒక భాష అంతరించిపోతే, దానితో పాటే ఆ భాష మాట్లాడే ప్రజల పరంపరాగతమైన పరిజ్ఞానంబీ వారి సాంస్కృతిక సంపదబీ వారి సంప్రదాయాలుబీ వారు చెప్పుకొనే కథలుబీ వారు పాడుకొనే పాటలు%-% ఇలా అన్నీ కాలగర్భంలో కలిసిపోతాయి. ప్రపంచంలోనే అత్యధిక భాషలు మనుగడలో ఉన్న దేశం పాపువా న్యూగినీ. ఈ దేశంలో ముప్పయి మూడు భాషా కుటుంబాలకు చెందిన ఎనిమిది వందలకు పైగా భాషలు మనుగడలో ఉన్నాయి. పాపువా న్యూగినీ అధికార భాషలు ఇంగ్లిష్ సహా నాలుగే అయినా, స్థానిక సమూహాలు మాట్లాడుకునే భాషలను అక్కడి రాజ్యాంగం గుర్తించిందే తప్ప వాటి మనుగడను దెబ్బతీసే చర్యలేవీ చేపట్టలేదు. చాలా దేశాల కంటే విస్తీర్ణంలోను, జనాభాలోను, ఆర్థిక సంపదలోను పాపువా న్యూగినీ చిన్న దేశమే అయినా, భాషా బాహుళ్యానికి భరోసా కల్పించడంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది. న్యూగినీ తర్వాత భాషా బాహుళ్యంలో మన దేశం రెండో స్థానంలో ఉంది. 'ఎథ్నోలాగ్%-% లాంగ్వేజెస్ ఆఫ్ ద వరల్డ్' జాబితా ప్రకారం మన దేశంలో నాలుగు వందల యాభై ఆరు భాషలు మనుగడలో ఉన్నాయి. వీటిలో పదివేల మందికి పైగా జనాభా మాట్లాడే భాషలు నూట ఇరవై రెండు ఉన్నాయి. పది లక్షల మందికి పైగా జనాభా మాట్లాడే భాషలు ముప్పయి ఉన్నాయి. మన రాజ్యాంగం ఇరవై రెండు భాషలను గుర్తించింది. మన దేశంలో అనేక భాషా కుటుంబాలకు చెందిన భాషలున్నాయి. ప్రధానంగా ఉత్తరాదిలో ఇండో%-%ఆర్యన్ కుటుంబానికి చెందిన భాషలు మాట్లాడేవారి జనాభా ఎక్కువ. దక్షిణాదిలో ద్రవిడ భాషా కుటుంబానికి చెందిన భాషలు మాట్లాడేవారి జనాభా ఎక్కువ. ఇండో%-%ఆర్యన్, ద్రవిడ భాషా కుటుంబాలే కాకుండాబీ ఆస్ట్రో ఆసియాటిక్, సైనో%-%టిబెటన్, తాయ్ కడాయ్, అండమాన్ తదితర భాషా కుటుంబాలకు చెందిన భాషలు కూడా ఉన్నాయి. మన దేశంలో గడచిన యాభయ్యేళ్లలో రెండు వందల ఇరవై భాషలు అంతరించిపోయాయి. మరో నూట తొంభై ఏడు భాషలు ప్రమాదం అంచుల్లో ఉన్నాయని యూనెస్కో ప్రకటించింది. ప్రపంచీకరణ ఫలితంగా విపణికి అవసరమైన భాషల ప్రాబల్యం ప్రపంచ వ్యాప్తంగా చాలా భాషల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చింది. నియంతలు ఏలిన దేశాల్లో ఆధిపత్య భాషల బలవంతపు రుద్దుడు ఫలితంగా ఎన్నో భాషలు కనుమరుగయ్యాయి. నాజీ




నియంత హిట్లర్ ఏలుబడిలో జర్మన్‌ను బలవంతంగా జనాల మీద రుద్దే ప్రయత్నం జరిగింది. ఇప్పటికీ భారత్ సహా ప్రపంచంలోని చాలా దేశాల్లో ప్రజాస్వామ్యం ఉన్నా, పాలకుల రాజకీయ, ఆర్థిక ఆధిపత్య ధోరణుల కారణంగా అల్పసంఖ్యాకులు మాట్లాడుకునే భాషలకు ముప్పు వాటిల్లుతోంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు నూటనలభైకి పైగా భాషా కుటుంబాలు ఉన్నాయి. వీటి నుంచి విడివడి వేలాది భాషలు ఏర్పడ్డాయి. కాలగమనంలో వాటిలో అంతరించినవి అంతరించగా, కొన్ని ఇంకా మిగిలి ఉన్నాయి. వాటిలో కొన్ని భాషలు మిగిలిన భాషల మీద పెత్తనం చలాయిస్తుంటే, మిగిలిన భాషలు మనుగడ కోసం పోరాటం సాగిస్తున్నాయి. 'ఒక మనిషితో మనం అతడికి అర్థమయ్యే భాషలో మాట్లాడితే, అది అతడి మస్తిష్కానికి చేరుతుంది. అతడి భాషలోనే మాట్లాడితే, అది అతడి హృదయానికి చేరుతుంది' అని నెల్సన్ మండేలా అన్నారు. ఇదొక సామరస్య ప్రకటన. 'ఒక సంస్కృతిని నాశనం చేయాలంటే, ముందుగా దాని భాషను, చరిత్రను చంపాలి' అనేది జాత్యహంకార నియంతల విధానం. ఆధిపత్య ధోరణులు భాషారంగం సహా ఏ రంగంలో ఉన్నా, ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు. ఏడు రంగులు హరివిల్లు ప్రత్యేకత అయినట్లే, భాషా బాహుళ్యమే మన దేశ సాంస్కృతిక ప్రత్యేకత. హరివిల్లుకు ఒకే రంగుపూసి, దాని వర్ణవైవిధ్యాన్ని రూపుమార్చాలని అనుకోవడం ఎంతటి వెర్రి ఆలోచనో, దేశంలోని భాషా బాహుళ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నాలు చేయడం కూడా అంతటి వెర్రితనమే! భాషా బాహుళ్యంలోని వైవిధ్యాన్ని కాపాడుకోవడం, అల్పసంఖ్యాకుల భాషా సంస్కృతుల మనుగడకు భరోసాను ఇవ్వడం ప్రజాస్వామిక ప్రభుత్వాల బాధ్యత. దురదృష్టవశాత్తు మన దేశంలో భాషలకు కూడా రాజకీయాల చీడ సోకింది. భాషల నడుమ ఉన్న సంబంధ బాంధవ్యాల గురించి కనీస అవగాహన లేకుండా ఏ భాష మరే భాషకు పెద్దమ్మ అవుతుందో, మరే భాష ఇంకే భాషకు అమ్మమ్మ అవుతుందో ప్రవచనాలు చెబుతుండటం మన దౌర్భాగ్యం. ఇలాంటి ప్రవచనాల్లో వాడే భాష దద్దమ్మ భాష తప్ప మరేమీ కాదు.

# నల్ల చట్టాలకు ఎరుపు సమాధానం

చీకట్లో పెద్దల సభ ఆమోదించిన నల్ల చట్టాలను దేశం మొత్తంగా ఎర్ర జెండా రెపరెపలు వెక్కిరించాయి. చరిత్రలో ఎన్నో ప్రాణాలొడ్డి తెచ్చుకున్న ఎనిమిది గంటల పనివిధానాన్ని మార్చడం మాకు సుతరామూ ఇష్టంలేదని సమ్మెతో తేల్చేశాయి కార్మిక సంఘాలు. పెహల్గావ్ ముష్కరులదాడి జరిగాక మేలో ఉండవలసిన సమ్మెను జూలై తొమ్మిదికి వాయిదా వేసిన కార్మిక సంఘాలు నిజమైన దేశభక్తి కలిగిన సంఘాలు. మృతుల కుటుంబాలకు ఎటువంటి ఆటంకం కలుగకూడదని తమకు తామే నిర్ణయం తీసుకున్నాయి. అదీ కాక పెహల్గావ్ మారణకాండ, అహ్మదాబాద్ విమాన ప్రమాదాల సందర్భంగా వచ్చే క్లెయిముల విషయంలో ప్రభుత్వ బీమా కంపెనీలు సులుభతరం చేస్తామని ప్రకటించడం, తరువాత చేయడం వెనుక ఉన్న ఉద్యోగుల దేశభక్తీ చూశాం. దేశభక్తిని మోస్తున్న మీడియా ఈ వార్తను కార్మిక సంఘాల దేశభక్తిగా గుర్తించి రాయడం అటుంచి చిన్నగానైనా వేయలేదు. సింగరేణిని కాపాడుకోవడంలో, విశాఖ ఉక్కును కాపాడుకోవడంలో ఉన్న దేశభక్తిని ఈ మీడియా రాయదు, వాటిని అమ్మేద్దామని ప్రయత్నాలు చేసేవారి గురించి రాస్తుంది. ఒక సమ్మె అయిపోయింది. ఎటు చూసినా ఎర్ర జెండాలు, బ్యానర్లు, నినాదాలు. రహదారులన్నీ ఎర్రని నదులైనాయి. తిరిగి అన్నీ ఒకచోట చేరి ఎర్ర సముద్రమైనాయి. ఇలాంటి ఎర్రసముద్రాలు దేశంలో ఎన్నో కనిపించాయి. ఏ అనుమానమూ లేక వాటిల్లో పాల్గొన్నవారున్నారు, అనుమానాలున్నా కలిసి నడిచిన వాళ్ళున్నారు, నాయకుల పైనా, సంఘాలపైనా నమ్మకం అది. ఇదంతా తమకు సంబంధం లేదని ఆఫీసుల్లో పనిచేసుకున్నవాళ్ళూ ఉన్నారు. ఎందుకంటే తమ నాయకులు పిలుపివ్వలేదని కొన్ని అధికారుల సంఘాల వాళ్ళు సమ్మెలోకి రాలేదు. ఏమైనా నల్ల చట్టాల వల్ల నష్టపోయేవాళ్ళలో, బాధపడేవాళ్ళలో ఈ సమ్మెకు రానివాళ్ళూ ఉంటారు. ఆ విషయం తరువాత తెలుసుకుంటారు వాళ్ళు. రాజకీయులు మాత్రం 'ఆ%ఔ%! ఈ సమ్మెలతో ఏమవుతుంది.. మన ఓట్లు మనకు పడతారు%ఔ% అప్పుడు వీళ్ళేమి చేస్తారు'అని అనుకుంటు న్నారు. ఆ వేసే ఓట్లలో ఈ ఎర్రసముద్రపు కార్మికులు, వాళ్ళ కుటుంబాలు, బంధువులు కూడా



ఉన్నారని మరిస్తే ఇక అంతే. తమ ప్రియమైన మిత్రులకు దోచిపెడితే చాలునన్న భక్తిలో పొంగిపోతే రేపు వాళ్ళు కాపాడలేరు సరికదా అదే స్నేహితులు నీవు రాకపోతే తమ పనులు చేసిపెట్టడానికి ఇతరులను వెదుక్కుంటారు. ఇది వ్యాపార లక్షణం, చరిత్రలో రుజువైన సత్యం. రాజకీయాల్లో శాస్వత మిత్రులు, శత్రువులు ఉండరని చెబుతారు. అలాగే ఈ వ్యాపార రాజకీయ స్నేహం కూడా గాలివాటంగా ఉంటుందని ఇంతకు ముందు చూశాం, ఇకముందూ చూస్తాం.ఆవాజ్ దో హం ఏక్ హై, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి, పాత పింఛను అందరికీ కావాలి.. మొదలైన నినాదాలు ఈ సమ్మెలో మిన్నంటాయి. సమ్మెకు ఇంతమంది మద్దతు ఉందా అని అందరూ ముక్కు మీద వేలేసుకున్నారు. కడుపు మండినవాళ్ళు ఎప్పుడైనా రోడ్డెక్కుతారు, తమకు న్యాయం చేయాలని మొదట మామూలుగా అడుగుతారు. వినకుంటే అందరినీ కూడగట్టి గట్టిగా నిరసన తెల్పుతారు. ఇక ఎంతకీ వినడం లేదని అర్థమయ్యాక సమ్మె చివరి అస్త్రంగా వాడతారు. అంతే తప్ప ఎవరూ ఊరకే సమ్మె చేయరు. చిన్న పాపైనా తన కోర్కెలు తెల్పడానికి, తన నిరసన తెల్పడానికి గట్టిగా ఏడుస్తుంది, అరుస్తుంది, తన బొమ్మలు విసిరి కొట్టి మరీ సమ్మె చేస్తుంది. అలాంటిది జీవితంలో ఎన్నో కష్టాలు చూసి, అనుభవించిన కార్మికులు ఎర్ర జెండానే తమ కష్టాలు తీర్చే ఏకైక సాధనమని గట్టిగా నమ్మడం వెనుక ఆ ఎర్ర జెండా చేసిన త్యాగాలే ఓ బలమైన నిదర్శనం. కార్మికుల నమ్మే నిజమైన సిందూరం ఈ ఎర్రజెండా. 'కొంతమంది కుర్రవాళ్ళు ముందు యుగం దూతలు' అని మహాకవి రాశాడు ఎప్పుడో. అలా రాజకీయాల్లో, ప్రజా సేవలో నిత్యం మనుగడ సాగించే నాయకులు ఎర్రజెండా చేతపట్టి ఎప్పుడూ ముందుకే మునుముందుకే సాగుతున్నారు. ఆటుపోట్లు జీవితంలోని ఏ విషయంలోనైనా అతి సహజం. అలాంటి వాటికి సమాధానాలు కనుక్కొని ఎర్రజెండా ముందుకు కదుల్తుంది, అందరినీ కదిలిస్తుంది మరి. జీవితంలో ఆశ అన్నదాన్ని కోల్పోకపోవడమే విజయానికి మార్గమని వ్యక్తిత్వ వికాస పుస్తకాలు ఒక పక్క చెబుతుంటే దాన్ని మన కళ్ళముందు చేసి చూపిస్తున్నది ఎర్ర జెండా. ప్రవాహంలో కొట్టుకుపోయేవారికీ, ప్రవాహానికి ఎదురీదేవారికి తేడా ఎప్పుడూ ఉంటుంది. పోరాడేవారి వాహినిలో కలిస్తే ఎవరికైనా బలం వస్తుంది. అనుమానాలతో, అధైర్యంతో ఎవరూ ముందుకు పోలేరు. కొన్ని చారిత్రక సత్యాల్ని పరిశీలిస్తే పోరాడితేనే విజయం దక్కుతుందని తెలుస్తుంది. జీనాహైతో మర్‌నా సీకో.. కదంకదం పర్ లఢ్‌నా సీకో.. అని ఊరకే అనలేదు. అలాగే సమైక్యంగా చేసే ఏ పనీ విఫలంకాదు. ఇప్పుడు జరిగిన సమ్మె కూడా అలాంటిదే. ధైర్యాన్ని కోల్పోయినవారు వెనుతిరిగితే, అదే ధైర్యాన్ని పోగొట్టుకోకుండా ముందుకు ఉరికేవాళ్ళే ఈ సమ్మెకు పిలుపునిచ్చి అందరినీ ఒక వైపుకు మళ్ళించి తమ సత్తా చాటారు, ఇక ముందూ చాటుతారు. నిజంగానే ఈ నల్ల చట్టాలకు ఎర్రజెండా సమాధానం చూశాక అనుమానాలతో ముందుకు రానివాళ్ళు కూడా ముందుకురావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. తామూ ఆ జెండా, అజెండా పట్టుకొని ముందుకుపోవడమే మంచిదని ఎందరో గ్రహించారిప్పుడు

# జీవితపు వెలుగు నీడలు నల్ల పద్యం

కళ కళ కోసం కాదు అని ఎన్నిసార్లు వల్లించినా కవిత్వం మాత్రం కవి ఊహాలోకంలోనే చక్కర్లు కొడుతుంది. ప్రజలను మేల్కొల్పే కవిత్వం కన్నా కవి తన మేధో భారాన్ని దింపుకొనే ప్రయాసలో పడే పెనుగులాట రాతలే ఎక్కువ. పిన్నంశెట్టి కిషన్ 'నల్ల పద్యం' లోని కవితలు చదివాక ఇలాంటి ఎన్నో తీర్మానాలు చేయవచ్చు.

### మాతంగి బిడ్డల మహోన్నత విజయగాధ!

కవిత్వం లోతులు తెలిసిన కిషన్ రాసింది తక్కువనేమో. పత్రికల వెంట పడినట్లుగా లేదు. అయితే పత్రికల్లో వస్తేనే మంచి రచన అనే కొలబద్దలు నేడు విరిగిపోయాయి. కవితలు, కథలు డైరెక్టుగా పుస్తకాలుగా వచ్చి పాఠకాదరణ పొందుతున్నాయి. మన సాహిత్యంలో ఇదొక మంచి పరిణామమే.

### మారండి


### కవి ఈసీజీ రిపోర్ట్... కవిత్వం

కవిత్వం కల్పితం కాదు. అది కవి ఈసీజీ రిపోర్ట్. నల్ల పద్యంలో కవి పిన్నంశెట్టి ఆలోచనల ఎత్తుపల్లాలు, వేడి నిట్టూర్పులు, వేదనాభరిత పలవరింతలు ఉన్నాయి. ప్రశాంత జీవిత పయనంలో వెంటాడే జ్ఞాపకాల నాస్టాల్జియా, తొలిచే విషాదాల గులకరాళ్ల గాయాలున్నాయి. కవి తన వ్యక్తిగత, సమాజపర సుఖదుఃఖాలను తనకు తానే చెప్పుకున్నట్లుగా ఈ కవిత్వంలో అనుభూతి ధోరణిని గోచరిస్తుంది.

### ఓ మనిషి ఆలోచించు..!

### మరణమంటే ప్రకృతితో సంగమం

మరణాన్ని దిగమింగుకునే భావన అవసరమన్నట్లు 'మరణమంటే మరేం లేదు డిలీట్ చేయ మనసొప్పని ఫోన్ నెంబర్ నుంచి ఎన్నటికీ కాల్ రాకపోవడం మరణమంటే మరింకేం కాదు, ప్రకృతే!' అని చెప్పి విషాద భారాన్ని పెంచి దించాడు. రెండు 'నేను'లులో 'ఒక నేను దూకే జలపాతం మరో నేను నిశ్చల సరోవరం' అని తన అంతరంగ లయను బహిర్గతం చేశాడు. మిత్రుని రాకలోని సాంత్వనను గుర్తు చేస్తుకుంటూ 'మరో వసంతం కోసం చూపుల్ని తోరణాలు చేసి వాకిట వేలాడదీస్తానని వాడికేరికే!' అని తమ కలయికను నెమరువేసుకుంటాడు.




### ఆత్మహత్య

### దిగుతున్న నాగరితక ముళ్లు

'గాయపడ్డ ఓ కోయిల నెత్తురోడుతూ పడుతోంది వసంతం మళ్ళీ వస్తుంది. మోదుగు పూలు పూస్తాయి' అని పన్నెండేండ్ల క్రితం రాసిన కవిత 'విధ్వంసక దృశ్యం' నేటి పరిస్థితులను తలపిస్తుంది. మారిన సొంతూరులో 'నడుస్తున్న కొద్దీ పాదాల్లో దిగబడుతున్న నాగరికత ముండ్లు!' అనడం కొత్తగా ఉంది. 'కిటికీలోంచి ప్రపంచాన్ని పలకరిస్తే పరవాలేదు కిటికీయే ప్రపంచం కాకూడదు' అని చూపు విశాలతను సూచించాడు. ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణను నిరసిస్తూ ' నాయకులారా ఇంకానా ప్రభుత్వ కిరీటం ప్రైవేటు పరం చేయక దేనికి ఆలస్యం' అని ఎద్దేవా చేస్తాడు.

### పురా పరిమళంలా అమ్మ తలపు

తన తల్లిదండ్రులను తలుచుకుంటూ కిషన్ రాసిన స్మృతి కవితలు హృద్యంగా ఉన్నాయి. 'ఏ దేశాల్లో వున్నా మళ్ళీ మాకాడకు వచ్చి వెళ్ళోమారు ఆ అపురూప పాదాల్ని తాకి తరించడానికి కొడుగ్గా, శిష్యుడిగా వినమ్రతతో విన్నవిస్తున్నా' అని 'బాపుకో ఉత్తరం' రాస్తాడు. 'చాకలి బాగవ్వ ఉతికి తెచ్చిన అమ్మ బట్టల మూటపై దొర్లి అంటించుకున్న పురా పరిమళమై అమ్మ తలపుకొస్తుంది ఎందుకో!' అని తల్లిని తలుచుకుంటాడు.

### కావ్య లాక్షణికత మెండుగా..

తన కవిత్వాన్ని తానే తూకమేసుకుంటూ 'కొత్తగా కవుల ప్రపంచంలో అడుగు పెట్టడమంటే, పలకా బలపం పట్టుకొని బడి బాట పట్టిన వయోజనున్ని అవుతా! వయసురీత్యా ఉరుకుల మీద ఉన్న వాళ్లతో కలువలేను. ఇక నా తోటి వారితో పోసగ లేను, వారిది ఉపాధ్యాయుల స్థాయి.' అని కవి కిషన్ 'ఇంట్రో'లో పేర్కొన్నారు. సమాజాన్ని, సామాన్యున్ని ఎంతో ఇష్టపడి స్పందించే గుణమున్న కవి పిన్నంశెట్టి ఈ కవితల్లో తనను తాను చూసుకున్న సందర్భాలే ఎక్కువ. తన కవన దృష్టిని పలు కోణాల్లో ఆవిష్కరించినట్లు రాసిన ఈ కవితల్లో వచనం కన్నా కావ్య లాక్షణికతనే మెండు. అందుకే ఓపిగ్గా చదివితే తప్పక నచ్చుతాయి.

# పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధి నా అజెండా.

బాబా శతజయంతోత్సవాలకు పుట్టపర్తి
మున్సిపాలిటీకి నూతన శోభ తీసుకొస్తా
పుట్టపర్తిలో రూ.1కోటి 65 లక్షలతో పలు అభివృద్ధి పనులను
ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.
పుట్టపర్తి నియోజకవర్గం రాయలవారిపల్లి లో ఇంటింటికి
కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి,
మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి హాజరు
కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు
పాలనపై సంతృప్తినీ వ్యక్తం చేస్తున్న ప్రజలు
ఇంటింటికి వెళ్లి ఎంతో ఓపికతో సమస్యలు అడిగి తెలుసుకొని వాటి
పరిష్కారం చూపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర
ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.
అర్హులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
చంద్రన్నది ప్రజా ప్రభుత్వం....



పుట్టపర్తి : నియోజకవర్గంలోని పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారి పల్లి లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. మున్సిపాలిటీలోని ఐదో వార్డులో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి సమస్య ఉన్న 5వ వార్డులో త్రాగునీటి పరిష్కారానికి తక్షణం రూ.3 లక్షల పైగా నిధులతో నూతన బోరును మాజీ మంత్రి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ ఓబులేసు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి రూప రేఖలు మారుస్తామన్నారు. శ్రీభగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీకి నూతన శోభను తీసుకొస్తామని తెలిపారు. పుట్టపర్తి బెస్ట్ గేట్ రహదారి నిర్మాణం పనుల కోసం 88 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు అదే విధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో సుమారు రూ.75 లక్షలతో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి లో ప్రధాన రహదారులతో పాటు ఆయా కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు కోసం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బాబా శతజయంతోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ప్రత్యేకంగా కోరామని బాబా జయంతి ఏర్పాట్లకు మంత్రులతో జిల్లా అధికారులతో ఓ కమిటీని వేసి అభివృద్ధి పనులు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇందులో పుట్టపర్తి నగరం తో పాటు చుట్టూ ప్రక్కల ప్రాంతాల రోడ్లు మరమ్మత్తులు ,పుట్టపర్తి సుందరీకరణ పనులు , త్రాగునీరు విద్యుత్ ,పారిశుధ్యం వంటి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు తోడుగా పూడా పార్కులు అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ ఫండ్ కింద జాయ్ లుక్కాస్ కంపెనీ ద్వారా కోటి 20 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. పుట్టపర్తి లో ఉన్న బాబా భక్తులు మరియు పుట్టపర్తి అభివృద్ధిని ఆకాంక్షించే సత్య సాయి భక్తులు పుట్టపర్తి అభివృద్ధికి తమ వంతుగా భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పుట్టపర్తిని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పాలన సాగుతోందని పేర్కొన్నారు. ఏ నియోజకవర్గంలో చేపట్టిన విధంగా యు ఎమ్మెల్యే డైనమిక్ గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి నేతృత్వంలో పుట్టపర్తిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో ఈరోజు 1కోటి 65 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభమైనట్టు తెలిపారు. అంతేకాకుండా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి బాబా శతజయంతోత్సవాలకు సుమారు 105 కోట్లు సి ఎస్ ఆర్ ఫండ్ కింద జోయాలుక్కాస్ కంపెనీ ప్రతినిధులు కోటి 20 లక్షలు ,మున్సిపాలిటీ అభివృద్ధికి రిజిస్ట్రేషన్ ల రూపకంగా బుక్కపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఖజానా కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న రూ.4కోట్లలో సగం రూ.2 కోట్లు మంజూరు చేస్తే పుట్టపర్తిలో కొంత అభివృద్ధి పనులు చేపట్టి అవకాశాలున్నాయన్నారు. పుట్టపర్తి అభివృద్ధికి ప్రజల సహకారంతోపాటు బాబా భక్తులు తమ వంతుగా భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి పడమర గేటు రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ కు సంబంధించిన ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. పడమర గేటు ప్రాంతంలో విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు అయిందని సత్యసాయి ట్రస్ట్ స్థలం కేటాయిస్తే ఆ ప్రాంతంలో నిర్మాణ పనులు చేపట్టి నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారిపల్లిలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో పూర్తిచేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను ప్రజలకు కరపత్రాలు ద్వారా తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కూటమిపాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఏ గ్రామంలో చూసిన తనకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటుంటే ఆ కుటుంబాల్లో ఆనందం తో పాటు చిరునవ్వు కనబడుతోందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ ఓబులేసు మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ , ఇంజనీర్ నరసింహమూర్తి ,పుట్టపర్తి టిడిపి పట్టణ సీనియర్ నాయకులు కన్వీనర్ బోయ రామాంజినేయులు, టీడీపీ యువ నాయకులు రామారావు ,లక్ష్మీపతి ,గంగాధర నాయుడు ,మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి ,టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ ,ఓబులేసు , బెస్త చలపతి, పిసి గంగన్న , జయప్రకాష్ ,పుల్లప్ప ,సురేష్ చౌదరి, మురళి ,కృష్ణ ప్రసాద్,రాంమోహన్ చౌదరి ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వసతులు లేని వసతి గృహాలు: చంద్రశేఖర్ యాదవ్

- సం"క్షోభ" గృహాలా! - సంక్షేమ గృహాలా!!
- కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన
- అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేత
- వారంలో ఒకరోజు హాస్టళ్లని విజిట్ చేయాలని
కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన నాయకులు
- రాష్ట్రంలో అనేక జిల్లాల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్
- రాష్ట్ర హోం మంత్రి హాస్టల్లో భోజనానికి
వెళ్తే అందులో కీటకం వచ్చిన ఘటన
- గోడపై ఉన్న మెను విద్యార్థుల ప్లేటలో లేని పరిస్థితి
- హాస్టళ్ల సంక్షేమం నేతిబీర చందంగా మారింది
- మెస్ చార్జీలు ప్రస్తుత ధరలకి అనుకూలంగా పెంచాలి
- సమస్యలతో విద్యార్థుల సావాసం
- సంక్షేమ వసతి గృహల్లో బిక్కు బిక్కుమంటున్న విద్యార్థులు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం



అనంతపురం : కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాలో బీసీ,ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళలో కూటమి ప్రభుత్వం సరైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదని,అనేకమంది విద్యార్థులకు ఆహారం సరిగా లేక ఫుడ్ పాయిజన్ బారిన పడుతున్నారని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భగా చంద్రశేఖర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి హాస్టల్స్ లో ఫుడ్ నిర్వహణ సరిగాలేదన్నారు. రాష్ట్రంలో సాక్షాత్తు మంత్రి తింటుండగానే వెంట్రుకలు,కీటకాలు వస్తున్న పరిస్థితి నెలకొనిందన్నారు. విద్యార్థులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా అందవలసిన కాస్మోటిక్,మెస్ ఛార్జీలని కూటమి ప్రభుత్వం పెంచలేదని దుయ్య బట్టారు.సకాలంలో వాటిని ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తున్నదన్నారు.హాస్టల్ వర్కర్స్ సమస్య అధికంగా ఉన్నదని పేర్కొన్నారు.విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకుని వర్కర్లను పెంచాలని డిమాండ్ చేసారు. మౌళిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు రిపేరు కూడా చేయించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని విమర్శించారు. కొన్ని హాస్టళ్లలో తలుపులు,కిటికీలు లేకుండా ఉన్నాయన్నారు తద్వారా విషపూరితమైన కీటకాలు,పాములు వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మరమ్మత్తుల కోసం ప్రభుత్వం అతి తక్కువ నిధులు విడుదల చేస్తే అవి పెయింట్ కూడా సరిపోవడం లేదని తెలిపారు.గోడపై ఉన్న మెనూ విద్యార్థుల ప్లేట్లలో లేదని మండిపడ్డారు.స్నాక్స్ కూడా సరిగా అందించలేని పరిస్థితుల్లో ఉందన్నారు.విద్యార్థినులకి రక్షణ కూడా లేకుండా పోయిన ఘటన లు ఈ సంవత్సర కాలంలో చూసామన్నారు. శిధిలావస్థ కి చేరుకున్న భవనాలను అద్దెకు తీసుకొని హాస్టళ్లను నిర్వహిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.లేనిపక్షంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మరింతగా ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో నిర్వహణలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని భోజన సదుపాయాలలో మరియు కనీస వసతి సౌకర్యాలని విద్యార్థులకు కల్పించకుండా నారాయణ హాస్టల్లో అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని పక్క జిల్లాలో విద్యార్థుల త్రివ అస్వస్థతకి గురైన విషయం మరచిపోయారా అంటూ విద్యార్థులు అనుగుణంగా వర్కర్లను కూడా పెంచాలని డిమాండ్ చేశారు జిల్లా ఉపాధక్ష్యుడు మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ హాస్టల్ లో చదివే మహిళ విద్యార్థులకి రక్షణ కరువైందని వర్షం వస్తే స్లాబ్ లకి పెచ్చులు ఉడే పరిస్థితి వాటిల్లిందని ప్రభుత్వం హాస్టల్ల మీద ప్రత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు నగర అధ్యక్షులు కైలాష్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థని నాశనం చేస్తున్నారని కార్పొరేట్ వారికి పట్టం కడుతూ ప్రభుత్వ విద్యను నీరుగారిచే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పవర్ లేకుండా పవర్ లెస్ స్టార్గా మారారని ఆయన తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయి నితిన్,నగర ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ,రాహుల్ రెడ్డి,రఫీ,అశోక్ రాయల్,వాసిమ్ నాయకులు నరేందర్ రెడ్డి, ఇమ్రాన్, జస్వంత్,వంశీ నాయుడు,వేణు, అరవింద్, గౌస్,శేఖర్, బ్రహ్మ,మురళి,ఫయాజ్,శివ, రాజేష్, సూర్య, సాయి, అశోక్, రియాజ్,ఖాజా,వీర, సుమన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద
# రూ.3.83 కోట్ల నిధులు విడుదల

- : ప్రభుత్వం నుంచి ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో డబ్బులు జమ
- : కార్మికులు వెంటనే మంగళవారం నుంచి విధుల్లోకి రావాలి..
- : విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి చర్యలు తీసుకుంటాం
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, జులై 14 శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద రూ.3.83 కోట్ల నిధులు విడుదల కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకంపై ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద 3.83 కోట్ల రూపాయల డబ్బులు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో జమ కావడం జరిగిందన్నారు. వేతనాలు లేకపోవడం వల్ల ఏప్రిల్ 6వ తేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. కార్మికుల జీతాలు %డ% పిఎఫ్ చెల్లింపు కోసం ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం ద్వారా డబ్బులు విడుదలకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ శివారెడ్డి అకౌంట్లోకి సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా డబ్బులు ప్రభుత్వం నుంచి చెల్లింపు చేయడం జరిగిందని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ కింద పని చేసే కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. అలాగే కళ్యాణదుర్గం, రాయదుర్గం బ్రాంచ్ లకు సంబంధించి మార్చి వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని, 2023- 24 సంబంధించి ఎస్ఆర్ ఇన్ ఫ్రా వారు కార్మికులకు 16 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పీఎఫ్ బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు.ప్రభుత్వం నుంచి డబ్బులు రావడంతో కార్మికులు వెంటనే మంగళవారం నుంచి విధుల్లోకి రావాలని, కార్మికులు విధుల్లోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొంతమంది కార్మికుల విధుల్లోకి వచ్చారని, మరికొంతమంది విధుల్లోకి రాలేదని, కార్మికులు విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కింద ముగ్గురు కాంట్రాక్టర్లకు 16 కోట్ల రూపాయల డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ శిరీష, కార్యాలయం ఎస్ఈ పిఏ రామారావు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో పెద్దపులి
# కలకలం, ఆవును చంపిన పులి ...

- పులిని పట్టుకుంటామన్న ఫారెస్ట్ అధికారులు...



కామారెడ్డి,: కామారెడ్డి జిల్లాలో పెద్దపులి కలకలం రేపింది. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామ శివారు అడవి ప్రాంతంలో పెద్దపులి వచ్చినట్లు పశు వుల కాపరులు అడవిలో గమనించిన దాని బట్టి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. పులి ఎక్కడ సంచరించిందో ఆ అటవీ ప్రాంతంలో బోన్ లు అక్కడక్కడ ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఎట్టి పరిస్థితిలో పెద్దపులిని పట్టుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకవేళ పెద్దపులి గ్రామాల వైపు వస్తే ప్రమాదం ఏర్పడుతుందని తెలిసి ముందస్తు జాగ్రత్తలు ఫారెస్ట్ అధికారులు తీసుకుంటున్నారు. ఆదివారం రాత్రి ఆవును చంపిన పెద్దపులి జరిగిన సంఘటన చోటు చేసుకోవడంతో ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. రెడ్డిపేట తండాకు చెందిన మహిపాల్ అనే వ్యక్తి ఆవుపై శనివారం రాత్రి పెద్దపులి దాడి చేసింది. ఆదివారం నాడు ఉదయమే తాండ ప్రాంతంలో పులి పాదముద్రలు చూసి తండావాసులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు. ఆవుపై ఈగలు వాలి చనిపోవడం అని చెప్పిన మహిపాల్, అనుమానం వచ్చి ఫారెస్ట్ అధికారులు వైద్యుడితో వైద్య పరీక్ష చేయించగా గుర్తుతెలియని మందు ఆవు పై చెల్లినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ మహిపాల్ ని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో మైపాల్ ఆవుపై గడ్డి మందు చల్లినట్లు ఒప్పుకున్నరు. మహిపాల్ తో పాటు అతనికి సహకరించిన సంజీవులు గోపాల్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెద్దపులి అడుగులతో ఆవు పై దాడి జరిగినట్లు ఫారెస్ట్ అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు. ఫారెస్ట్ అధికారులు అడవిలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. సిరికొండ ఇందల్వాయి కామారెడ్డి నుండి ఫారెస్ట్ బృందాలు పులి కోసం అడవిని జల్లెడపడుతున్నారు. డ్రోన్ కెమెరాలతో అడవిని గాలిస్తున్నారు. అలాగే ఆరు ట్రాక్ కెమెరాలను అమర్చినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పెద్దపులిని పట్టుకుంటామని తెలిపిన ఫారెస్ట్ అధికారులు. మరోవైపు పులి పై విష ప్రయోగం జరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పులి బ్రతికే ఉందా లేదా చనిపోయిందా అని అనుమానాలు అటవీశాఖ అధికారులు తేల్చుకోవడంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

# తెలంగాణ స్థితికి ప్రతీక కాకతీయ పత్రిక

భారత స్వాతంత్ర్య పోరాటం సాగుతున్న రోజుల్లో తెలంగాణలో పత్రికలు నిర్వహించిన పాత్ర అనుపమానమైనది. 'అక్షరరూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న కాళోజీ మాట పత్రికలు, ప్రజాస్వామ్య మనుగడకు ఆధారమవుతున్నది. తొలి తరంలో బ్రిటిష్ ప్రభుత్వం, ఆ తర్వాత నిజాం సర్కార్ల వల్ల పత్రిక నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొవాల్సి వచ్చింది. స్వేచ్ఛ, స్వాభిమానాలను కోల్పోకుండా కత్తి మీద సాములా పత్రికా నిర్వహణ చేస్తూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం, మరోవైపు నిజాం పాలనను అంతమొందించడంలో పత్రికలు కీలకభూమిక పోషించాయి. అదేవిధంగా సామాజిక జీవనంలో విలువలను ప్రతిష్ఠించడంలోనూ, సమాజ గమనాన్ని నిర్దేశించడంలోనూ కృషి చేసిన పత్రికా ప్రముఖులెందరో ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణలోని పత్రికలు, పాత్రికేయుల అవిరళ కృషి చిరస్మరణీయమైనది. తెలంగాణ చరిత్ర, సాహిత్య, సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో వరంగల్ ప్రధాన పాత్ర నిర్వహించింది. కాకతీయుల పౌరుష ప్రాభవాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన రాజధాని నగరమిది. వరంగల్ జిల్లా పత్రికారంగ చరిత్ర సింగిడిని తలపిస్తుంది. అన్ని తత్త్వాలను, అన్ని ఇజాలను, ఎన్నో నిజాలను తనదైన శైలిలో ప్రజలకు అందించి, చైతన్యాన్ని రగిలించిన ఘనత వరంగల్ జిల్లా పత్రికారంగానిది. వరంగల్ జిల్లా పత్రికారంగానికి ప్రథములు 'తెనుగు' పత్రికను వెలువరించిన ఒద్దిరాజు సోదరులు. వీరిని ఆదర్శంగా తీసుకొని వరంగల్ జిల్లాలో దాదాపు 175 పత్రికలు వెలువడటం గర్వకారణం. అలాంటి పత్రికల్లో 'కాకతీయ' వార పత్రిక చేసిన కృషి అజరామరమైనది. పాములపర్తి సదాశివరావు, పీవీ నరసింహారావుల ఆధ్వర్యంలో 1948, సర్వధారి నామ సంవత్సరం దీపావళి రోజున జాతీయ వార పత్రికగా 'కాకతీయ' వెలువడింది. ఈ పత్రికకు సదాశివరావు సంపాదకులుగా వ్యవహరించగా, వరంగల్లోని కాకతీయ ప్రెస్లో ముద్రించేవారు. ఇది రాజకీయ నేపథ్యంతో వెలువడిన పత్రిక. 1949, జూలై 17 నాటి సంచిక ముఖచిత్రంపై 'ప్రేమించండి ఒకరికొకరు సాయపడండి' అనే సూక్తి కనిపిస్తుంది. బహుశా ఇది వీరి ధ్యేయ వాక్యమై ఉండవచ్చు. పత్రిక వెల 20 పైసలు. ఈ పత్రికలో రాజకీయ, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య అంశాలతో పాటు వ్యంగ్యాత్మకమైన కార్టూన్లు కూడా కనిపిస్తాయి. అక్కడక్కడ ప్రకటనలు ప్రకటితమయ్యేవి. ప్రజా సమస్యలకు అద్దం పడుతూ పత్రికారంగ చరిత్రలో ఒక గొప్ప రాజకీయ వారపత్రికగా నిలిచిపోయింది 'కాకతీయ'. 1949 నాటిది అయినప్పటికీ, నేటి ప్రముఖ పత్రికలకు దీటైన రీతిలో నాడే వెలువరించడం నిర్వాహకుల కృషికి తార్కాణం. ఇది 1955 వరకు వెలువడింది. చలసాని ప్రసాదరావు, పి.ఎన్.స్వామి, జగదీశ్వర్రావు, పెండెం శ్రీనివాసరావు ఇందులో పనిచేశారు. 1949, అక్టోబర్ 21 నాటి సంచికలో 'మనవి- నివేదన' శీర్షికన వెలువడిన సంపాదకీయంలో ఈ పత్రిక ఉద్దేశం, లక్ష్యం సుస్పష్టమయ్యాయి. 'అక్షరాస్యతకు మొహం వాచి దారిద్ర్య, అజ్ఞానాలతో అలమటించి కుమిలి కుమిలి తుదకు అశేష త్యాగాలతో దాస్యశృంఖలాలను పటాపంచలు చేసి ప్రజాతంత్ర చైతన్యంతో ఇప్పుడిప్పుడే ప్రజ్వలిస్తున్న తెలంగాణ, ఈ నూతన స్వాతంత్ర్య వాటిక హైదరాబాదు, ఒక్క సంవత్సరంగా అవిరామంగా కృషి చేస్తూ, ఇంకా స్వరాజ్యాన్ని చేపట్టలేక వినూతనాశారేఖలతో భవిష్యత్తును చిత్రితం చేసుకుంటున్న మా అభిమాన సోదర పౌరకోటి. ఈ పరిసరాల్లో మేము కాకతీయ పత్రిక ద్వారా హృదయ పూర్వకం గా చేస్తున్న కించిత్సేవ వల్ల లేశమైన ప్రజాప్రయోజ నం సాధన అవ్వగలిగిందంటే మా ఉద్యమం ఫలించినట్లు భావించి మేమెంతో ఆనందిస్తాము'. ఈ విధంగా కాకతీయ పత్రిక తన ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని నిర్భయంగా, నిజాయితీతో ప్రకటించిన తీరు ఆ పత్రి క పురోగమనానికి మరింత దోహదపడినట్టు తెలుస్తున్నది. ఈ సంపాదకీయం నాటి తెలంగాణ సామాజిక స్థితిని గోచరింపజేస్తుంది. ఈ పత్రిక నడిచినంత కాలం సమకాలీన సమాజానికి సమాచార సేవ చేసింది. చైతన్యపూరితమైన ఆలోచనలను ప్రేరేపించింది. ఎంతో మంది జర్నలిస్టులను తయారు చేసింది. నిజాం వ్యతిరేకోద్యమ సందర్భంలో పోలీసు చర్య తర్వాత మిలిటరీ అధికారి సంజప్ప ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని పాకాలలో 24 మంది గిరిజనులను కాల్చి వారిని మిలిటరీ ట్రక్కుకు కట్టి ఊరేగించారు. ఆ వార్తను కాకతీయ విలేకరి పి.ఎన్.స్వామి పత్రికకు పంపించగా, అది ప్రచురితమై నిజాం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. ఆ వార్తను ప్రచురించినందుకు 1948లో పాములపర్తివారికి అప్పటి కలెక్టర్ పళనియప్పన్ నుంచి కబురు అందింది. సమయ పాలనకు ప్రాధాన్యాన్ని ఇచ్చే సదాశివరావు నిర్భయంగా టాంగాలో వెళ్లి 15 నిమిషాలు వేచి చూసినా కలెక్టర్ కార్యాలయానికి రాకపోవడంతో వెనక్కితిరిగి

## మార్కెట్ కుప్పకూలడం ఖాయం.. వాటిపైనే పెట్టుబడి పెట్టడండి! రాబర్ట్ కియోసాకి వార్నింగ్




రచయిత రాబర్ట్ కియోసాకి ఈ వేసవిలో "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్టాక్‌లు, బాండ్లకు బదులుగా బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ నుండి దూరంగా ఉండి, స్వావలంబన పొందడంపై ఆయన దృష్టి సారించారు. అత్యధికంగా అమ్ముడైన వ్యక్తిగత ఫైనాన్స్ పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" ఈ వేసవిలో ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పెట్టుబడిదారులను స్టాక్‌లు, బాండ్ల నుండి బయటకు వెళ్లి బంగారం , వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తుల్లో పెట్టుబడి పెట్టుకోవాలని కోరారు. ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. "నేను హెచ్చరించలేదని చెప్పకండి. నా పుస్తకం రిచ్ డాడ్స్ ప్రొఫసీ (2013)లో ఊహించినట్లుగా చరిత్రలో అతిపెద్ద క్రాష్ రాబోతోంది. క్రాష్ సమయం ఇప్పుడు, ఈ వేసవి అంతా ఉంటుందని నేను భయపడుతున్నాను." "స్టాక్, బాండ్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు లక్షలాది మంది, ముఖ్యంగా నా తరం బూమర్లు తుడిచిపెట్టుకుపోతారు" అని కియోసాకి హెచ్చరించారు. అదే సమయంలో "ముందుకు సాగే లక్షలాది మంది చాలా ధనవంతులు కావచ్చు, మీకు తెలిసినట్లుగా.. మీరు చాలా ధనవంతులు అయ్యే వారిలో ఒకరిగా ఉండాలని నేను కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ తిరోగమనం ఈక్విటీలు, బాండ్లకే పరిమితం కాదని కియోసాకి అన్నారు. "ఈ వేసవిలో, స్టాక్, బాండ్, రియల్ ఎస్టేట్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు%ొ% బిలియన్ల మంది బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల వైపు చూస్తారు" అని ఆయన రాశారు. కాగితపు పెట్టుబడుల కంటే భౌతిక ఆస్తులకే తన ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ.. రేపు నేను నా స్థానిక బంగారం, వెండి డీలర్ వద్దకు వెళ్లి నిజమైన వెండిని కొనుగోలు చేస్తానని అన్నారు. కియోసాకి తన అనుచరులను తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. "వెండి ధర ఔన్సుకు దాదాపు 35 డాలర్లుగా ఉంది, అంటే ప్రపంచంలో ఎక్కడైనా దాదాపు ప్రతి ఒక్కరూ.. ధనవంతులు అయ్యే అవకాశం ఉంది.. లక్షలాది మంది పేదలు అవుతారు." "రేపు మీరు ఏమి చేయబోతున్నారు.. ధనవంతులు అవుతారా లేదా పేదవారు అవుతారా? దయచేసి ధనవంతులు కావడానికి ఎంచుకోండి. జాగ్రత్తగా ఉండండి." అని అన్నారు. సాంప్రదాయ ఆర్థిక వ్యూహాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిస్తూ, ఆస్తుల సేకరణ వ్యవస్థాపకత ద్వారా వ్యక్తులు స్వావలంబన పొందాలని ఆయన కోరారు.

## ఓర్నాయనో.. మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే



ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.


ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ప్రయాణికులకు ఆ బీమాతో ఎంతో ధీమా.. టూర్స్ వెళ్లే వారికి ఎంతో భరోసా



ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో ప్రయాణ సమయాన్ని తగ్గించుకునేందుకు చాలా మంది విమాన ప్రయాణాన్ని ఇష్టపడుతున్నారు. అయితే అనుకోని సందర్భాల్లో ఈ ప్రయాణాల్లో చాలా ప్రహసనానికి గురికావాల్సి ఉంటుంది. కానీ విమాన టిక్కెట్ కొనుగోలు సమయంలో చిన్న టిప్ పాటిస్తే ప్రయాణ సమయంలో మనకు కలిగిన నష్టాన్ని కవర్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు టిక్కెట్ బుకింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం. దేశీయ లేదా అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణాలను ప్లాన్ చేస్తున్నప్పుడు చాలా మంది భారతీయ ప్రయాణికుల మనస్సుల్లో ప్రయాణ బీమాను కొనుగోలు చేయాలనే ఆలోచన చాలా అరుదుగా వస్తుంది. బడ్జెట్ పరిమితుల కారణంగా వారు తరచుగా దీనిని భరించలేని లగ్జరీగా భావిస్తారు. అయితే వాతావరణ మార్పుల నేపథ్యంలో విమానం క్యాన్సిల్ అయితే మనకు కలిగే నష్టాన్ని బీమా ద్వారా భర్తీ చేసుకోవచ్చని నిపుణులు వివరిస్తున్నారు. ప్రయాణ బీమా సాంప్రదాయకంగా వైద్య అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, సామగ్రి లేదా పత్రాల నష్టాన్ని కవర్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో వాతావరణ సంబంధిత అంతరాయాల సమయంలో ప్రయాణ బీమా ప్రాముఖ్యతను చాలా మంది ఎక్కువగా పరిశీలిస్తున్నారు. ప్రతికూల వాతావరణంతో సహా వివిధ కారణాల వల్ల విమానాలు రద్దు చేసే అవకాశం ఉంటుంది. అందువల్ల ట్రిప్ రద్దు లేదా ఆలస్యం వంటి పరిణామాలను ప్రయాణ బీమా కవర్ చేస్తుందని నిపుణులు చెబుత్తున్నారు. అలాగే ప్యాకేజీ ట్రిప్‌లలో టూర్ ఆపరేటర్లు రద్దు చేసిన వాటిని చాలా పాలసీల కింద తిరిగి పొందలేమని కూడా వివరిస్తున్నారు. వరదలు లేదా భారీ వర్షం వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనల సమయంలో విమాన ఆలస్యం, ట్రిప్ రద్దు అనేది అత్యంత సాధారణ క్లెయిమ్‌లుగా ఉంటాయి. ఇలాంటి సంఘటనలు ప్రయాణ ప్రణాళికలను నేరుగా దెబ్బతీస్తాయి. అలాగే పేర్కొన్న కనీస సమయాన్ని మించిపోతే బీమా క్లెయిమ్ చేసుకోవచ్చు. ముఖ్యంగా పాలసీదారుడు విదేశాల్లో ఉన్నప్పుడు నష్టం జరిగితే ప్రయాణ అంతరాయాలను కవర్ చేయడమే కాకుండా భారతదేశంలో కూడా బీమా క్లెయిమ్ అయ్యేలా రక్షణ కల్పించే పాలసీలను ఎంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కరోనా మహమ్మారి తర్వాత వాతావరణ అంతరాయం మధ్య ప్రయాణికులు మరింత బలమైన బీమాను ఎంచుకుంటున్నారని నిపుణులు వివరిస్తున్నారు. చాలా మంది వైద్య ఖర్చులు, మోసం లేదా చివరి నిమిషంలో రద్దులను కవర్ చేయడానికి 2,50,000 డాలర్లు నుంచి 5,00,000 డాలర్ల వరకు అధిక మొత్తంలో బీమా ఉన్న పాలసీలను ఇష్టపడుతున్నారని పేర్కొంటున్నారు.

## ప్రయాణికులకు అలర్ట్ ఐఆర్‌సీటీసీ కీలక నిర్ణయం ఇలా చేయకపోతే తత్కాల్ టికెట్స్ బుక్ చేయలేరు




నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు సాధారణంగా రైలు ప్రయాణం చేయాలంటే ముందుగా టికెట్స్ బుక్ చేసుకుంటాము. అలాగే ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో లేదా టికెట్ బుకింగ్ లేని సమయంలో తత్కాల్ టికెట్ల కోసం ప్రయత్నం చేస్తుంటారు. ఈతత్కాల్ టికెట్ బుకింగ్ కోసం రైల్వేలు త్వరలో ఈ-ఆధార్ వెరిఫికేషన్ పనిని ప్రారంభించబోతున్నాయి. దీని ద్వారా నిజమైన ప్రయాణికులు అవసరమైన సమయంలో కన్ఫర్మ్ చేసిన టిక్కెట్లను పొందవచ్చు. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ టిట్ చేశారు. తత్కాల్ టికెట్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో ఆధార్‌తో అనుసంధానించబడిన టిక్కెట్లను బుక్ చేసుకునే వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రైల్వేలు కూడా తెలిపాయి. తత్కాల్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో అధీకృత ఏజెంట్లు కూడా సిస్టమ్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతించరు. అటువంటి పరిస్థితిలో ఆధార్‌తో అనుసంధానించిన అకౌంట్లు ఉన్న వ్యక్తులు టిక్కెట్లను బుక్ చేసుకోవడంలో మరింత సౌలభ్యాన్ని కలిగి ఉంటారని రైల్వే ప్రకటన తెలిపింది. ఆటోమేటెడ్ సాధనాలను ఉపయోగించి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకునే టికెట్ ఏజెంట్లపై రైల్వేలు ప్రచారం ప్రారంభించాయని మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు . దీని కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తున్నారు. ఇటీవల జరిగిన ఖాతాల దర్యాప్తులో 20 లక్షల ఇతర ఖాతాలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని రైల్వేలు చెబుతున్నాయి. వారి ఆధార్, ఇతర పత్రాలను తనిఖీ చేస్తున్నారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌లో 13 కోట్లకు పైగా క్రియాశీల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. వీటిలో ఆధార్‌తో లింక్ చేయబడిన ఖాతాల సంఖ్య 1.2 కోట్లు.


**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఇప్పుడు ఆధార్‌తో ప్రామాణీకరించని ఈ 11 కోట్ల 80 లక్షల ఖాతాలన్నింటిపై ప్రత్యేక దర్యాప్తు చేయాలని నిర్ణయించింది. అనుమానాస్పదంగా కనిపించే అన్ని ఖాతాలను బ్లాక్ చేస్తారు. తత్కాల్, ప్రీమియం తత్కాల్ సేవల కింద నిజమైన ప్రయాణికులకు మాత్రమే టిక్కెట్లు లభించేలా రైల్వేలు ప్రయత్నిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో తత్కాల్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో తమ ఖాతాలను ఆధార్‌తో లింక్ చేసే ఖాతాదారులకు ప్రాధాన్యత లభిస్తుంది.

### తత్కాల్ టికెట్లకు ఎంత డిమాండ్ ఉంది?

ప్రతిరోజూ దాదాపు 2.25 లక్షల మంది ప్రయాణికులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల నుండి తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. మే 24 నుండి జూన్ 2 వరకు ఆన్‌లైన్ తత్కాల్ టికెట్ బుకింగ్ సరళిని విశ్లేషించారు. %ూజ% క్లాస్‌లో మొత్తం సగటున 1,08,000 టిక్కెట్లలో మొదటి నిమిషంలో 5615 టిక్కెట్లు మాత్రమే బుక్ అయినట్లు తేలింది. విండో తెరిచిన రెండవ నిమిషంలో 22,827 టిక్కెట్లు బుక్ అయ్యాయి. %ూజ% పోలీస్ క్లాస్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో సగటున 67,159 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో బుక్ చేయబడిన మొత్తం టిక్కెట్లలో 62.5%. ఏసీ క్లాస్ విండో తెరిచిన మొదటి గంటలోనే 92,861 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఏసీ క్లాస్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న మొత్తం టిక్కెట్లలో 86% ఉన్నాయి. అలాగే 4.7% టిక్కెట్లు విండో తెరిచిన మొదటి గంట నుండి 4వ గంట మధ్య బుక్ అయ్యాయి. 6.2% టిక్కెట్లు నాల్గవ గంట నుండి పదవ గంట మధ్య అమ్ముడయ్యాయి. మిగిలిన 3.01% టిక్కెట్లు విండో తెరిచిన 10 గంటల తర్వాత బుక్ అయ్యాయి. నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు. అంటే మొత్తం టిక్కెట్లలో 17.5% అమ్ముడయ్యాయి. విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లోనే 66.4% టిక్కెట్లు అమ్ముడయ్యాయి.

## ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఇక అర్థరాత్రి ఆన్‌లైన్ గేమింగ్ ఆడలేరు!



పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర.. గత కొన్ని సంవత్సరాలుగా ఆన్‌లైన్ గేమింగ్ దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. కానీ తమిళనాడులో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటం కష్టంగా మారింది. ఇప్పుడు గేమర్‌లు అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు గేమ్‌లోకి లాగిన్ అవ్వలేరు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమర్‌లను కఠినంగా నియంత్రించడానికి కొత్త చట్టాన్ని రూపొందించింది. దీని కోసం ప్రభుత్వం రాష్ట్రంలో తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025ని అమలు చేసింది. దీని కింద గేమర్‌లు అర్ధరాత్రి ఆన్‌లైన్ గేమ్‌లు ఆడలేరు. మద్రాస్ హైకోర్టు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. ఆటలో డబ్బు సంపాదించడానికి రుణాలు తీసుకొని కూడా ప్రజలు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడతారు. దీని దుష్ప్రభావం ఏమిటంటే గేమర్‌లు అప్పుల ఉచ్చులో చిక్కుకుంటారు. అలాగే, ఆధార్ ఆధారిత ధృవీకరణ చేయించుకోవడం తప్పనిసరి. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యపై మద్రాస్ హైకోర్టు స్పందించింది. ఏ చర్యలు తీసుకున్నారో, భారతదేశంలో గేమింగ్ పరిశ్రమ ఎంత పెద్దదో తమకు తెలియజేయాలని పేర్కొంది.

**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ ఆటలపై నిషేధం!

తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్‌లపై విధించిన నిబంధనలను మద్రాస్ హైకోర్టు ధృవీకరించింది. ప్రభుత్వం అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు అలాంటి గేమ్‌లను నిషేధించింది. దీని అర్థం ఇప్పుడు గేమర్‌లు ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ గేమ్‌లను ఆడలేరు. దీనితో పాటు, గేమర్‌లు ఇప్పుడు గేమ్స్ ఆడటానికి ఆధార్ ఆధారిత %ఖ్జ% ధృవీకరణ చేయవలసి ఉంటుంది.

### పిటిషనర్ వైపు

తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025 ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా, గోప్యతకు విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. ఐటీ చట్టం కిందకు వచ్చే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్టాలు చేయలేదని ఆయన అన్నారు. ఈ హక్కు కేంద్రానికి ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆమోదించిన ఇతర పత్రాలతో కూడా ధృవీకరణ సాధ్యమే కాబట్టి %ఖ్జ% కోసం ఆధార్ తప్పనిసరి చేయడం కూడా అన్యాయని పేర్కొన్నారు.

### కోర్టు ఏం చెప్పింది?

పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర, మానసిక విశ్రాంతి అవసరం. ఈ సమయంలో గేమింగ్‌ను అనుమతించడం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నియమం రాష్ట్ర పరిధిలో ఉందని వ్యాఖ్యానించింది.

### ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ విలువ రూ.30,747 కోట్లు:

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో ఆన్‌లైన్ గేమింగ్ రంగం 2029 నాటికి రెట్టింపు అయి రూ.75,000 కోట్లకు చేరుకుంటుంది. ఇది ప్రధానంగా రియల్ మనీ గేమ్‌ల ఆధిపత్యంలో ఉంటుంది. శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో భారతదేశ ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ ఆదాయం రూ.30,747 కోట్లుగా ఉంటుందని, ఇందులో రియల్ మనీ గేమింగ్ విభాగం దాదాపు 86% వాటాను కలిగి ఉంటుందని పేర్కొంది.

## ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!




తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ స్మార్ట్ స్ట్రీట్ బిజినెస్ అంటే ఇదేనేమో.. ప్రపంచంలో పరిస్థితుల ముందు కుప్పకూలిపోయే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అయితే పరిస్థితులకు బానిసలుగా మారని, తమకంటూ కొత్త మార్గాన్ని ఏర్పరచుకోని వ్యక్తులు కొందరు ఉన్నారు. నేటి కాలంలో ఉద్యోగాల కోసం చాలా పోటీ ఉంది. ఒక వైపు, వంటి సంస్థల నుండి చదువుకున్న వారు మంచి ప్యాకేజీ కోసం తిరుగుతున్నప్పుడు, ముంబైకి చెందిన ఒక ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు. ఎలాంటి కష్టపడకుండానే సంపాదిస్తున్నాడు. అతను చాలా సులభమైన సూత్రాన్ని పాటిస్తున్నాడు. అదేంటో తెలుసుకుందాం.

### ఆటో నడపకుండానే లక్షల సంపాదన

ముంబైకి చెందిన ఈ ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు, అది కూడా ఆటో నడపకుండానే. చార్టర్డ్ అకౌంటెంట్లు, పెద్ద ఇంజనీర్లు కూడా ఇంత ఆదాయం సంపాదించలేరు. ఈ ఆటో డ్రైవర్ ఎటువంటి యాప్‌ను ఉపయోగించడు లేదా నిధులు లేదా సాంకేతిక పరిజ్ఞానం సహాయం తీసుకోడు. ప్రతిరోజూ అతను ముంబైలోని అమెరికన్ ఎంబసీ ముందు తన ఆటోను పార్క్ చేసి, అక్కడ ప్రజలు తమ బ్యాగులను ఉంచుకుంటున్నాడు. ఇది అతనికి ఆదాయం సంపాదిస్తుంది. లెన్స్‌కార్ట్ నాయకుడు రాహుల్ రూపానీ లింక్డ్ఇన్‌లో పోస్ట్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని పంచుకున్నారు.

**ఇక ఈ ఫోన్‌లలో యూట్యూబ్ పని చేయదు.. మీ మొబైల్ కూడా ఉందా?**

ఆదాయం ఇలా వస్తుంది

తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ ఒక సరళమైన పరిష్కారాన్ని సూచించాడు. అతను, "సార్, నాకు బ్యాగ్ ఇవ్వండి. నేను దానిని సురక్షితంగా ఉంచుతాను, ఇది నా రోజువారీ ఛార్జీ. ఛార్జీ రూ. 1000" అని అన్నాడు. డ్రైవర్ ప్రతిరోజూ తన ఆటోను రాయబార కార్యాలయం వెలుపల పార్క్ చేసి, ఒక్కో కస్టమర్‌కు రూ.1000కి బ్యాగులు ఉంచుకునే సౌకర్యాన్ని కల్పిస్తాడని రూపానీ చెప్పారు. అతనికి రోజుకు 20 నుండి 30 మంది కస్టమర్లు ఉంటే, అతను రూ.20,000 నుండి 30,000 వరకు సంపాదిస్తాడు. అంటే నెలలో మొత్తం 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తాడు, అది కూడా ఆటో నడపకుండానే.

### తెలివైన మార్గం:

తన ఆటోలో చట్టబద్ధంగా 30 సంచులను ఉంచుకోలేనందున, లాకర్ స్థలం ఉన్న స్థానిక పోలీసు అధికారితో భాగస్వామ్యం కుదుర్చుకున్నానని రూపానీ చెప్పారు. సంచులను అక్కడ సురక్షితంగా మరియు చట్టబద్ధంగా నిల్వ చేస్తారు. ఆటో కేవలం ఒక గరాటులా పనిచేస్తుంది.

# స్పోర్ట్స్

# సినిమా చిత్రం

## టీమ్ఇండియా పేసర్?కు ఐసీసీ షాక్



### బౌలర్?కు షాక్ - భారీ ఫైన్?తోపాటు అది కూడా!

లార్డ్స్ టెస్టు రసవత్తరంగా సాగుతోంది. టీమ్ఇండియా విజయంవైపునకు సాగుతోంది. ఆ నేపథ్యంలో ఐసీసీ భారత పేస్ బౌలర్? మహ్మద్ సిరాజ్?కు షాక్ ఇచ్చింది. మ్యాచ్?లో సిరాజ్ అగ్రెషన్?ను ఐసీసీ తప్పుబట్టింది. బ్యాటర్ ఔటైనాక ఆవేశంగా సంబరాలు చేసుకోవడంతో సిరాజ్?కు ఫైన్ విధించింది. మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా అతడికి ఒక డీ మెరిట్ పాయింట్ కూడా విధించింది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ 2.5 ప్రకారం బ్యాటర్ ఔటై పెవిలియన్?కు వెళు తున్నప్పుడు దూకుడుగా వ్యవహరించడం, అభ్యంతర ప్రవర్తనకు జరిమానా విధించినట్లు ఐసీసీ పేర్కొంది. కాగా, ఇంగ్లాండ్ ఓపెనర్ బ్యాటర్ బెన్ డకెట్?ను రెండో ఇన్నింగ్స్?లో సిరాజ్ ఔట్ చేశాడు. దీంతో సిరాజ్ సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలో అతడు కాస్త దూకుడుగానూ వ్యవహరించాడు. దీంతో సిరాజ్?కు ఐసీసీ క్రమశిక్షణ బోర్డు ఫైన్?తోపాటుగా డీ మెరిట్ పాయింట్‌ను కూడా విధించింది. అయితే గడిచిన 24 నెలల వ్యవధిలో ఇలా చేయడం సిరాజ్‌కు రెండోసారి. దీంతో అతడి ఖాతాలో ప్రస్తుతం రెండు డీ మెరిట్ పాయింట్లు ఉన్నాయి. కాగా, రెండేళ్లలో ఓ ఆటగాడి ఖాతాలో 4 లేదా అంత కంటే ఎక్కువ డీ మెరిట్ పాయింట్లు ఉంటే అవి సస్పెన్షన్?కు దారి తీస్తాయి. ఫలితంగా ఓ మ్యాచ్ నిషేధం కూడా ఎదుర్కొనే ఛాన్స్ ఉంటుంది.

### వాళ్లు రిచ్

అలాగే ఈ మ్యాచ్?లో ఇరుజట్ల కెప్టెన్లపై కూడా జరిమానా పడే అవకాశం ఉంది. రెండు జట్లు పలుమార్లు స్లో ఓవర్ రేట్?తో బౌలింగ్ చేశాయి. దీంతో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్, ఇంగ్లాండ్? సారథి బెన్ స్టోక్స్?పై ఫైన్ పడే అవకాశం ఉంది. దీనిపై ఇటీవ ల ఇంగ్లాండ్ మాజీ క్రికెటల్ మైఖేల్ వాన్స్ కూడా స్పందించాడు. రెండు జట్లు కూడా రోజుకు 90 ఓవర్లు బౌలింగ్ చేయాలని అన్నాడు. అప్పుడే టెస్టు క్రికెట్ మజానిస్తుందని చెప్పాడుకానీ, కెప్టెన్లు గిల్, స్టోక్స్?పై పెనాల్టీలు పెద్దగా ప్రభావం చూపవని, ఈ ఇద్దరు కెప్టెన్లు బాగా రిచ్ అయ్యింటారని వాన్స్ అభిప్రాయపడ్డాడు. 'పెనాల్టీలు వీళ్లపై ప్రభావం చూపిస్తాయని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే ఈ క్రికెటర్లు చాలా రిచ్ అని నేను అనుకుంటున్నాను. డబ్బు వారిపై ప్రభావం చూపిస్తుందని అనుకోను. అయితే రోజుకు 90 ఓవర్లు పూర్తి చేయకపోవడం కొన్నాళ్లుగా టెస్ట్ ఫార్మాట్?లో సమస్యగా మారింది 'వాతావరణం వేడిగా ఉందని, ప్లేయర్లు గాయాలతో బాధ పడుతున్నారని తెలుసు. కానీ ఐదో రోజు మాత్రం 90 ఓవర్లు వేసి తీరాల్సిందేమరి తొలి, రెండో, మూడో, నాలుగో రోజు ఆట మాత్రం నెమ్మదిగా ఎందుకు సాగుతోందో అర్థం అవ్వడం లేదు. మ్యాచ్ ఆఖరి రోజే కాకుండా, ఇరు జట్లు మిగిలిన రోజులూ వేగంగా ఆడాలి. అప్పుడే అంపైర్లు కూడా పరుగులు పెడతారు. డ్రింక్స్ బ్రేక్‌లు ఎక్కువగా ఉండవు. టెస్టు క్రికెట్ సూపర్ ఇంట్రెస్టింగ్?గా మారుతుంది. ఒక్కసారి ఓవర్లు వేసి చూడండి. పక్కా మ్యాచ్?లు ఫుల్ మజానిస్తాయి' అని వాన్స్ అభిప్రాయపడ్డాడు.

## శుభ్?మన్ గిల్ బాగా రిచ్-
# అవన్నీ అతడు లెక్కచేయడు!



### భారత్- ఇంగ్లాండ్ లార్డ్స్ టెస్టు- కెప్టెన్లపై మాజీ క్రికెటర్ అసంతృప్తి

2025 : భారత్- ఇంగ్లాండ్ మధ్య లార్డ్స్ వేదికగా మూడో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు లంచ్ బ్రేక్ సమయానికి ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్?లో 98/4 స్కోర్?తో ఉంది. అయితే టెస్టుల్లో రోజుకు 90ఓవర్లు బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ, ఈ మ్యాచ్?లో తొలి రెండు రోజుల్లో 90 ఓవర్ల ఆట సాగలేదు. తొలి రోజు భారత్ 83 ఓవర్లే వేసింది. ఇక రెండో రోజు ఇరు జట్లు 75 ఓవర్ల బౌలింగే చేశాయి. దీంతో స్లో ఓవర్ రేట్ కారణంగా ఇరు జట్ల కెప్టెన్లు శుభ్?మన్ గిల్, బెన్ స్టోక్స్?కు పెనాల్టీ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే దీనిపై ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మైఖెల్ వాన్స్ స్పందించాడు. తక్కువ ఓవర్లు బౌలింగ్ చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. రోజూ కచ్చితంగా 90 ఓవర్లు వేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. అప్పుడే మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుందని అన్నాడు. అయితే కెప్టెన్లు గిల్, స్టోక్స్?పై పెనాల్టీలు పెద్దగా ప్రభావం చూపవని, ఈ ఇద్దరు కెప్టెన్లు బాగా రిచ్ అయ్యింటారని వాన్స్ అభిప్రాయపడ్డాడు. 'పెనాల్టీలు వీళ్లపై ప్రభావం చూపిస్తాయని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే ఈ క్రికెటర్లు చాలా రిచ్ అని నేను అనుకుంటున్నాను. డబ్బు వారిపై ప్రభావం చూపిస్తుందని అనుకోను. అయితే రోజుకు 90 ఓవర్లు పూర్తి చేయకపోవడం కొన్నాళ్లుగా టెస్ట్ ఫార్మాట్?లో సమస్యగా మారింది. వాతావరణం వేడిగా ఉందని, ప్లేయర్లు గాయాలతో బాధ పడుతున్నారని తెలుసు. కానీ ఐదో రోజు మాత్రం 90 ఓవర్లు వేసి తీరాల్సిందే' 'మరి తొలి, రెండో, మూడో, నాలుగో రోజు ఆట మాత్రం నెమ్మదిగా ఎందుకు సాగుతోందో అర్థం అవ్వడం లేదు. మ్యాచ్ ఆఖరి రోజే కాకుండా, ఇరు జట్లు మిగిలిన రోజులూ వేగంగా ఆడాలి. అప్పుడే అంపైర్లు కూడా పరుగులు పెడతారు. డ్రింక్స్ బ్రేక్‌లు ఎక్కువగా ఉండవు' '90 ఓవర్లు వేయాలని వారికి కూడా తెలుసు. అందుకే అనవసరమైన బ్రేక్స్ కట్ చేస్తారు. ఒక్క సారి జట్లు పూర్తి కోటా (90) ఓవర్లు బౌలింగ్ చేయడం మళ్లీ ప్రారంభిస్తే, టెస్టు క్రికెట్ సూపర్ ఇంట్రెస్టింగ్?గా మారుతుంది. ఒక్కసారి ఓవర్లు వేసి చూడండి. పక్కా మ్యాచ్?లు ఫుల్ మజానిస్తాయి' అని వాన్స్ అభిప్రాయపడ్డాడు.

### లంచ్?కు నాలుగు వికెట్లు



2-0 స్కోర్?తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్?కు భారత్ బౌలర్లు గట్టి షాక్ ఇచ్చారు. కట్టుదిట్టంగా బంతులేస్తూ తొలి సెషన్?లోనే నాలుగు వికెట్లు కూల్చారు. ఓపెనర్లు క్రాలీ (22), డకెట్ (12) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. పోప్ (4) కూడా కాసేపటికే ఔటయ్యాడు. దీంతో 50 రన్స్?కే ఇంగ్లాండ్ 3 వికెట్లు కోల్పోయింది. హ్యారీ బ్రూక్ (23) కూడా త్వరగానే పెవిలియన్ చేరాడు.

## శ్రీలీల వైరల్ సాంగ్ కు శివన్న స్టెప్పులు చూశారా?



యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న జూనియర్ మూవీలోని వైరల్ వయ్యారి సాంగ్ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. వ్యాపారవేత్త గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరీటి హీరోగా పరిచయం అవుతున్న ఆ సినిమాలోని పాట.. ఎక్కడ చూసినా అదే వినిపిస్తోంది. ఇన్ స్టాగ్రామ్ లో అయితే స్పెషల్ గా చెప్పనక్కర్లేదు. మరోసారి వైరల్ వయ్యారి సాంగ్ తో తన టాలెంట్ ఏంటో శ్రీలీల ప్రూవ్ చేసుకుంది. తనదైన డ్యాన్స్, గ్రేస్ తో సందడి చేసిన అమ్మడు.. పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. కిరీటి కూడా పవర్ ఫుల్ స్టెప్పులతో మెప్పించారు. జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్ అయిన ఆయన.. తన అభిమాన హీరోలానే డ్యాన్స్ చేశారని అంతా కొనియాడారు. మొత్తానికి జూలై 18వ తేదీన రిలీజ్ కానున్న జూనియర్ మూవీకి వైరల్ వయ్యారి సాంగ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచేలా ఉంది. ఇప్పుడు ఆ పాటకు కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ స్టెప్పులు వేసి సందడి చేశారు. ఫుల్ జోష్ లో డ్యాన్స్ చేసి ఆకట్టుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రీసెంట్ గా మేకర్స్.. బెంగళూరులో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి శివరాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ సమయంలో కిరీటి.. శివన్నతో డ్యాన్స్ చేయించారు. వయ్యారి పాట స్టెప్పు నేర్పించారు. దీంతో వెంటనే స్టెప్ ను గ్రహించిన శివన్న.. తన డ్యాన్స్ తో ఫిదా చేశారు. శివన్న డ్యాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో నెటిజన్లు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతున్నారు. సూపర్ గా డ్యాన్స్ చేశారని చెబుతున్నారు. అదుర్స్ సార్ అంటూ కొనియాడుతున్నారు. సిల్వర్ స్క్రీన్ పై వైరల్ వయ్యారి పాటను చూసేందుకు వెయిట్ చేస్తున్నామని కామెంట్స్ పెడుతున్నారు. కాగా.. జూనియర్ మూవీ విషయానికొస్తే.. కిరీటి రెడ్డి హీరోగా, శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమాలో జెనీలియా దేశ్ ముఖ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలన చిత్రం పతాకంపై రజనీ కొర్రపాటి నిర్మిస్తున్నారు. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మరి మూవీ ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# శ్రీలీలను మీ కార్ట్‌లో చేర్చుకోండి



ఇన్‌స్టాగ్రామ్‌లో ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉండే శ్రీలీల తాజాగా సరదా పిక్స్ ను షేర్ చేసింది. టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తున్న శ్రీలీల మరో వైపు కోలీవుడ్, బాలీవుడ్‌లో తన అదృష్టంను పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఇదే సమయంలో కన్నడంలో 'జూనియర్' సినిమాలో కొత్త హీరోతో స్క్రీన్ షేర్ చేసుకుంది. ఆ సినిమా విడుదలకు సిద్ధం అయింది. జూనియర్ సినిమా ఈ వారంలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కన్నడంలో రూపొందిన జూనియర్ సినిమాను తెలుగులో భారీ ఎత్తున విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కేవలం శ్రీలీల నటించిన కారణంగా జూనియర్ సినిమాకు తెలుగు మార్కెట్‌లో మంచి బజ్ క్రియేట్ అయింది. ఇక శ్రీలీల రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. – మనోజ్ కాన్ఫిడెన్స్ మామూలుగా లేదుగా! ఇన్‌స్టాగ్రామ్‌లో ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉండే శ్రీలీల తాజాగా సరదా పిక్స్ ను షేర్ చేసింది. షాపింగ్ మాల్‌లో ఉండే కార్ట్‌లో కూర్చుని ఉన్న ఫోటోలను షేర్ చేసి సరదాగా 'నన్ను మీ కార్ట్ లో యాడ్' చేసుకోండి అంటూ కామెంట్ జోడించింది. శ్రీలీల అందమైన స్టైలిష్ లుక్‌లో ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. శ్రీలీల అలా కార్ట్‌లో కూర్చుని ఫోటోలకు ఫోజ్ ఇస్తే చాలా క్యూట్‌గా అనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



శ్రీలీలను ఇప్పటికే చాలా మంది తమ కార్ట్‌లో యాడ్ చేసుకుని అభిమానించడం మొదలు పెట్టారు. ఇప్పుడు ఆమె చేస్తున్న సినిమాలతో మరింత మందికి ఆమె చేరువ కావడం ఖాయం. – శ్రీలీల 'వైరల్' సాంగ్ కు శివన్న స్టెప్పులు చూశారా? హిందీలో ఈమె నటిస్తున్న కార్తీక్ ఆర్యన్ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మొన్నటి వరకు ఈ సినిమాకు ఆషికీ 3 అనే టైటిల్‌ను అనుకున్నారు. దర్శకుడు కూడా అదే టైటిల్‌తో విడుదల చేయాలని భావించాడు. కానీ ఆషికి అనగానే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అనే అభిప్రాయం అందరికీ కలుగుతుంది. అందుకే ఈ సినిమాపై అలాంటి ఉద్దేశం కలుగకూడదు అనే ఉద్దేశంతో మరో టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం



అందుతోంది. కార్తీక్ ఆర్యన్ ప్రస్తుతం బాలీవుడ్‌లో మోస్ట్ హ్యాపెనింగ్ హీరో. ఆయన నటించిన పలు సినిమాలు ఈ మధ్య కాలంలో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. అందుకే ఈ సినిమాపై అంచనాలు ఉన్నాయి. 'హీరోయిన్'.. ఒక్క గాసిప్ లేకుండా కెరీర్ అంతా.. టాలీవుడ్‌లోనూ శ్రీలీల ఫుల్ బిజీగా ఉంది. రవితేజతో కలిసి మాస్ జాతర సినిమాలో నటిస్తోంది. ధమాకా సినిమా తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో మాస్ జాతర సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుంది అనే విశ్వాసం ను అంతా వ్యక్తం చేస్తున్నారు. శ్రీలీల అందాల ఔట్ ఫిట్‌లో క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఫోటోలు షేర్ చేస్తే ఎప్పటికప్పుడు ఆ ఫోటోలు వైరల్ అవుతూనే ఉంటాయి. ఇప్పుడు ఇలా సరదాగా కార్ట్ లో కూర్చుని ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన ఫోటోలు కూడా భలే ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# మేడం మలైకా వయసు తగ్గుతూనే ఉందా?

సాధారణంగా హీరోయిన్స్ గతంలో మూడు పదుల వయసు దాటిన తర్వాత కనుమరుగయ్యే వారు. సాధారణంగా హీరోయిన్స్ గతంలో మూడు పదుల వయసు దాటిన తర్వాత కనుమరుగయ్యే వారు. కానీ ఇప్పుడు హీరోయిన్స్ మాత్రం నాలుగు పదుల వయసులోనూ అందంగా, పాతికేళ్ల పడుచు అమ్మాయిలకు పోటీ అన్నట్లుగా అందంగా కనిపిస్తున్నారు. ఎంతో మంది సీనియర్ హీరోలతో ఈ నాలుగు పదుల వయసు ఉన్న ముద్దుగుమ్మలు నటిస్తున్నారు. చాలా మంది హీరోయిన్స్ వారి వయసుతో పోల్చితే చాలా తక్కువ వయసు వారిగా కనిపిస్తూ ఉంటారు. వారు ధరించే ఔట్ ఫిట్ లేదా, వారు వేసుకునే మేకప్ వల్ల అందంగా కనిపిస్తూ ఉంటారు. అయితే ఏదో ఒక సమయంలో వారి నిజమైన వయసు కనిపించక మానదు. కానీ మలైకా అరోరా వయసు మాత్రం పెరగకుండా తగ్గుతున్నట్లుగా అనిపిస్తూ ఉంటుంది. – మనోజ్ కాన్ఫిడెన్స్ మామూలుగా లేదుగా! ప్రస్తుతం మలైకా అరోరా వయస్సు అయిదు పదులు దాటింది. అయినా ఆమె అందం చూస్తే కుర్రకారు చూపు తిప్పలేరు. అందం విషయంలో ఈ అమ్మడిని కొట్టే వారు లేరు అన్నట్లుగా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అందమైన ఫోటోలతో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా తన కొడుకుతో కలిసి హాలీడే ట్రిప్‌కు వెళ్లిన మలైకా అరోరా కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో ఈ అమ్మడి అందం చూస్తూ ఈమెకు ఇంత పెద్ద కొడుకు ఉన్నాడా అంటూ షాక్ అవ్వక మానరు. మలైకా అరోరా గతంతో పోల్చితే మరింత అందంగా, సింపుల్ అండ్ స్వీట్‌గా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందంగా కనిపిస్తున్న మలైకా అరోరా సినిమాల్లో నటించక పోవడం బాధను కలిగిస్తుందని కొందరు అంటున్నారు.– శ్రీలీల 'వైరల్' సాంగ్ కు శివన్న స్టెప్పులు చూశారా? ఇటీవల కొడుకు అర్హాన్‌తో కలిసి మలైకా హాలీడే ట్రిప్‌కు వెళ్లిన ఫోటోలను షేర్ చేసింది. ఈమె షేర్ చేసిన కొన్ని ఫోటోల్లో గతంతో పోల్చితే మరింత అందంగా కనిపిస్తుంది. ముఖ్యంగా క్లోజప్‌లోనూ మలైకా అరోరా అంతకు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com